APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 24-12-2024 | సంపుటి : 15 | సంచిక : 164 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## మందమర్రికి మానవ హక్కుల సంఘం

2లో



## పీవీ తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్

2లో

# అప్పులు తీరేదెట్లా? తిప్పలు తప్పేదెట్లా?

### పెద్ద బకాయిలు సరే! చిన్న సమస్యల సంగతేంటి?

- జీపీఎఫ్, గ్రాట్యుటీల చెల్లింపులకు సైతం కటకట
- పెండింగ్ బిల్లులపై నిర్దిష్ట కార్యాచరణ లేని కరువైన వైనం
- ఎఫ్ఆర్బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పు తెచ్చిన సర్కార్
- గ్యారెంటీల రూపంలో 50 వేల కోట్లు, అవిగాక మరో 15 వేల కోట్లరుణాలు



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** మా పార్టీకి పాలనలో అపార అనుభవం ఉంది, అప్పులను ఎలా తీర్చాలో,ఆర్థిక పరిస్థితిని ఎలా చక్కదిద్దాలో,ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకోవాలో మాకు బాగా తెలుసు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అటు అసెంబ్లీలోనూ, ఇటు బయటా చెబుతున్న మాటలివి. కాసేపు ఇది నిజమే!అనుకున్నాఅందుకనుగుణం గా సర్కారు నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించకపోవటం గమనార్హం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో అప్పులను ఎలా తీరుస్తారు? బకాయిలను ఎలా సర్దుబాటు చేస్తారనేది తేలకుండా ఉంది. గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో నాలుగు లక్షల బిల్లులు, రూ.40 వేల కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయి. వీటిలో బడా బడా కాంట్రాక్టర్లకు ఇచ్చే వేల కోట్లతో పాటు ఉద్యోగవిమరణ చేసిన వారు, పెన్షనర్లకు జీపీఎఫ్, గ్రాట్యుటీ రూపంలో చెల్లించాల్సిన రూ.20 లక్షలు, రూ.30 లక్షల్లాంటి బాకీలు కూడా ఉన్నాయి.వీటిని చెల్లించటం కూడా కటకట ఏర్పడటం గమనార్హం . సచివాలయానికి మంచి నీటి పీపాలను సరఫరా చేసే ఓ చిన్న సైజు కాంట్రాక్టరుకు రూ.4 లక్షల బిల్లు ఐదు నెలల నుంచి పెండింగ్లో ఉందని తెలిసింది. తమ పిల్లల పెండ్లిళ్లు, వారి ఉన్నతచదువులకోసం జీపీఎఫ్ గ్రాడ్యుటీ ఉపయోగపడుతుందని భావించిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, చెక్కులు, టోకెన్లు విడుదలైనా డబ్బులు తమ ఖాతాల్లో పడటం లేదని వాపోతున్నారు. ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్నప్పటికీ ఇలాంటి చిన్న బిల్లులనైనా చెల్లించటం ద్వారా ఆయా బాధితుల్ని ఆదుకోవాలని వారు కోరుతున్నారు. మరోవైపు వివిధ ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలకు రేషన్ బియ్యం సరఫరా, వివిధ భవనాలకు అద్దెల చెల్లింపులు కూడా సమస్యాత్మకం గానే ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఒక్కో కాంట్రాక్టరుకి రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చెల్లించాల్సి ఉందని ఆర్థికశాఖవర్గాలు తెలిపాయి. ఇవన్నీ ప్రస్తుతం పెండింగ్ లో ఉండటం గమనార్హం. ఏడాది కాలంలో అధోగతి రీతిలో అప్పుల పరిస్థితి కొనసాగుతున్న నేపథ్యం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా ఏడాది కాలంలో ఎఫ్ఆర్బీఎమ్ పరిధిలో రూ.60 వేల కోట్ల అప్పుల్ని తీసుకున్నారు. ఇవిగాక గ్యారెంటీల రూపంలో మరో రూ.50 వేల కోట్లు, గ్యారెంటీలు లేకుండా ఇంకో రూ.15 వేల కోట్ల మేర రుణాలను ప్రభుత్వం తీసుకుంది. మరోవైపు బీఆర్ఎస్ పదేండ్ల ఏలుబడిలో చేసిన అప్పు రూ.6,71,157 కోట్లని రేవంత్ సర్కార్ తన శ్వేతపత్రంలో ప్రకటించింది. ఆ కాలంలో ఉన్న బకాయిలురూ.40,154 కోట్లు. ఇవి రెండూ కలిపితే మొత్తం అప్పు రూ.7,11,311 కోట్లుగా తేలింది. వీటికితోడు పదేండ్ల కాలంలో కార్పొరేషన్ రుణాలు కూడా పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి. పౌరసరఫరాల కార్పొరేషన్కు రూ.50 వేల కోట్లు, విద్యుత్ సంస్థల పేరిట మరో రూ.70 వేల కోట్ల రుణాలున్నాయి.కేసీఆర్ హయాంలో చేసిన అప్పులకు, వడ్డీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీనెలా కిస్తీలు కడుతుండటం మంచిపరిణామమే. ఇదే సమయం లో పౌర సరఫరాల కార్పొరేషన్, విద్యుత్

మిగతా 2వ పేజీలో...

## రేవంత్ సీఎం.. సీక్రెట్ ఇదే!



- సంచలన విషయాలు బయటపెట్టిన హరీష్‌రావు
- ప్రశ్నిస్తే కేసులు పెట్టడమే రేవంత్‌కు తెలిసిన పాలన.
- కాంగ్రెస్‌లో పుట్టి పెరిగిన నాయకులను తొక్కి సీఎం అయ్యాడని ధ్వజం
- కేసీఆర్ ఉనికి లేకుండా చేస్తానంటూ ఎంజీఎం ఆస్పత్రి నిర్మాణం ఆపారు
- కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే రేవంత్ రెడ్డి పని అని ఎద్దేవా!
- కాంగ్రెస్ పాలనలో 41 శాతం క్రైం రేట్ పెరిగిందని విమర్శ
- కిరాతకంగా వ్యవహరిస్తూ పేదలు, రైతులను రోడ్డున పడేసిన రేవంత్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** మాజీ సీఎం కేసీఆర్ నిర్మించతలపెట్టిన 24 అంతస్తుల ఎంజీఎం ఆస్పత్రిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్షం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. 2023 అక్టోబర్ నెలలో ఎలా ఉందో? ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఏమాత్రం పురోగతి లేదని అన్నారు. ఏడాది వ్యవధిలో 16 శాతం పనులు పూర్తి చేసే తీరికలేదని చెప్పారు. సోమవారం వరంగల్‌లో హరీష్ రావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ ఉనికిలేకుండాచేస్తానంటున్న రేవంత్ రెడ్డి ఆస్పత్రి నిర్మాణాన్ని ఆపారని మండిపడ్డారు. ఎంజీఎం ఆస్పత్రి నిర్వహణ పూర్తిగా ఫెయిల్ అయిందని చెప్పారు. యుద్ధప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం పూర్తిచేయాలని లేకపోతే పోరాటాలు చేస్తామని అన్నారు. ఆస్పత్రి నిర్మాణ పనులను ఆపడం దద్దమ్మ పని అని విమర్శించారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకడమే రేవంత్ రెడ్డి పని అని ఎద్దేవాచేశారు.ఆస్పత్రి నిర్మాణం ఆపడం ఎందుకని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లో ఎంతోమంది సీనియర్లను తొక్కుకుంటూ వచ్చి సీఎం అయ్యారని హరీష్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్‌లో పుట్టి పెరిగిన నాయకుల్ని తొక్కి సీఎం అయ్యాడని సంచలన

మిగతా 2వ పేజీలో...



## పంట రుణాల్లో వేగం పెంచండి

- బ్యాంకర్లకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం
- ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో భేటీ
- త్వరలో వైబ్రెంట్ తెలంగాణగా రాష్ట్రం
- ట్రిపుల్ ఆర్‌కు త్వరలోనే టెండర్లు

**హైదరాబాద్- నీలగిరివార్త :** విస్తృతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాబోయే రోజుల్లో వైబ్రెంట్ తెలంగాణను చూస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్లో జరిగిన బ్యాంకర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూడబోతుంది.. మూసీ పునర్జీవం

మిగతా 2వ పేజీలో...



2లో

## బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లలో తక్షణ మరమ్మతులు
- 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు



## చిత్రసీమ దిగ్గజం బెనగల్ కన్నుమూత

**శ్యామ్ బెనగల్‌గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ వాసి**

**ముంబై- నీలగిరివార్త :** భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు.

2లో

## పివికి ప్రముఖుల నివాళి

**తెలుగు వాడైనందుకు గర్వకారణమని వెల్లడి.. వంగరలో నవోదయ విద్యాలయం : మంత్రి పొన్నం**



**హైదరాబాద్- నీలగిరివార్త :** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా ఆయనకు పలువురు నేతలు ఘనంగా నివాళి అర్పించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎస్ వేణుగోపాలాచారి, పివి కుటుంబ సభ్యులు వాణి తదితరులు పివి ఘాట్ వద్ద పుష్పాంజలి అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పివి తెలుగు వాడైనందుకు గర్వకారణమని అన్నారు. ఆయన సంస్కరణలు దేశానికి మార్గం చూపాయని అన్నారు. దేశాన్ని క్లిష్ట సమయంలో ఆదుకున్నారని అన్నారు. పివి తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం మన అదృష్టమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం పీవీ నరసింహారావు అనేక నిధులు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఇక, పీవీ భూ సంస్కరణల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. దేశంలో విద్య

మిగతా 2వ పేజీలో...



## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

- 44 గ్రామాల మంచినీటి పనులకు మరమ్మతులు
- కృష్ణా జిల్లాలో పలు పనులకు శంకుస్థాపన

**విజయవాడ- నీలగిరివార్త :** కంకిపాడు మండలంలోని గొడవర్రు గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోమవారం పర్యటించారు. రూ.3.5 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న గొడవర్రు -రొయ్యూరు రోడ్డు పనులను పవన్ పరిశీలించారు. ఇటీవల కంకిపాడులో జరిగిన బహిరంగ సభలో స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విజ్ఞప్తి మేరకు అధ్వాన్నంగా ఉన్న రొయ్యూరు రోడ్డును

మిగతా 2వ పేజీలో...

# పంచాయతీల్లో రిజర్వేషన్ల పర్వం

- ఇకపై ఐదేళ్ల కోసారి కోటా మార్పు
- చట్టసవరణతో గ్రామాల్లో మారనున్న రాజకీయం
- తాజా చట్టసవరణలతో ప్రతిసారి ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పు
- పదేళ్ల రిజర్వేషన్‌కుఫుల్‌స్టాప్. పాత కోటా ఆశావహుల ఆశలు గల్లంతు
- ప్రతి మండలానికి ఐదుగురు ఎంపీటీసీలు
- కలక్టర్లకు ఉప సర్పంచ్‌ను తొలగించే అధికారం
- ఎన్నికల వ్యయ వివరాల నుంచి వార్డు సభ్యులకు మినహాయింపు
- సమీప మున్సిపాలిటీల్లో 51 గ్రామ పంచాయతీలు విలీనం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రాష్ట్రంలో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించడంతో ఇక మీదట పంచాయతీల్లో రాజకీయ ముఖ చిత్రం మారబోతోంది. రాబోయే పంచాయతీ ఎన్నికల కోసం పలు సంస్కరణలను కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపాదించగా ఆ చట్ట సవరణ బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందింది. దీంతో గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత చట్టం అమల్లోకి రాబోతోంది. ఈ చట్టం లో పలు కీలకాంశాలను ప్రతిపాదించడం ద్వారా పంచాయతీ ఎన్నికల నాటికి రాజకీయంగా పలు ప్రాధాన్యతలు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా రిజర్వేషన్ల అంశంపై గ్రామ స్థాయి నుంచి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం 2018 లో పదేళ్ల పాటు ఇదే రిజర్వేషన్లు కొనసాగేలా చేసిన చట్టాన్ని ఇప్పుడు సవరించడం వల్ల రిజర్వేషన్ల అంశం మళ్లీ తెరమీదకు వచ్చింది.

**తాజా చట్టసవరణలతో రిజర్వేషన్ల మార్పు**

కొత్తచట్టసవరణ వల్ల పంచాయతీలు, మండల,జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లుతారుమారు కాబోతున్నా యి. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు మారనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పోటీ చేసేందుకు ఎప్పటినుంచో రంగం సిద్ధం చేసుకుంటున్న ఆశావహులు ఇప్పుడు డైలమాలో పడిపోయారు. పదేండ్లపాటు రిజర్వేషన్లు అమలులో ఉం డేలా గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుని మంత్రివర్గ ఆమోదం తెలిపింది. ఆ రిజర్వేషన్ల ప్రకారమే ఈసారి కూడా రిజర్వేషన్లు అమలవుతాయని, మ ళ్లీ గెలిచి అధికారంలోకి రావచ్చనే ఆశావాహుల ఆశయాలకు గండిపడింది. ఆశావహులు వారు పోటీ చేయదలచుకున్న స్థానాలపై దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు చేశారు. దీంతో ప్రస్తుత చట్ట సవరణ అమల్లోకి రాగానే రాజకీయంగా ప్రాధాన్యతలు, అంచనాలు మారబోతున్నాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జెడ్పీ చైర్మన్‌తో పాటు, మున్సిపాలిటీలు వార్డులు, మున్సిపల్ చైర్మన్ పదవుల్లో సైతం రిజర్వేషన్లు మారనున్నాయి. దీంతో తాముపోటీచేయదలచుకున్న స్థానం ఎక్కడ రిజర్వేషన్ అవుతుందో అనే భయంతో ఆశావహులు ప్రస్తుతం స్థబ్దతగా ఉన్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ ప్రకటించిన అనంతరం తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్న ఆలోచనలతో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇప్పటి వరకు తమకే ఉంటాయి అనుకున్న రిజర్వేషన్లు అన్నీ మారుతుండడంతో కిందిస్థాయి రాజకీయాలలోనూ పలు మార్పులు

మిగతా 2వ పేజీలో...



## రేవంత్ అడ్డాలో డీకే అరుణ హల్‌చల్!

- లగచర్ల ఫార్మా బాధిత రైతులకు ఎంపీ పరామర్శ
- ఒక ప్రైవేట్ కంపెనీ కోసం రైతులను కొట్టిస్తారా?
- అధర్మంగా రాత్రికి రాత్రి దాడులు చేసి అరెస్ట్ చేస్తారా
- అమాయక రైతులను ఇబ్బంది పెట్టడం చూస్తే కన్నీళ్లు వచ్చాయి.

2లో

## అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

2లో



# పీవీ తెలంగాణలో పుట్టడం మనకు గర్వకారణం : కేటీఆర్



హైదరాబాద్- నీలగిరివార్త : ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, బహుభాషా కోవిదుడు భారతరత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా నివాళు లర్పించారు. ఆర్థిక సంస్కరణలతో భారతదేశ ముఖ చిత్రాన్ని మార్చిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని చెప్పారు. గడ్డు కాలంలో దేశానికి ప్రధానిగా సేవలందించిన పీవీ.. ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడారని, తన పాలనతో ఆధునిక భారతానికి బాటలు వేశారని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత.. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు గారిని బీఆర్ఎస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని వెల్లడించారు. పీవీ నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించిందని గుర్తుచేశారు. నెక్లెస్ రోడ్‌కి పీవీ మార్గ్ అని పేరు పెట్టిందని, ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని చెప్పారు. అంతే కాదు.. పీవీ నరసింహా రావుకి భారతరత్న ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి తీర్మానం పంపించిందని తెలిపారు. వారి కూతురిని ఎమ్మెల్సీగా గౌరవించిందన్నారు. భారత రత్న పీవీ.. తెలంగాణ ఠీవి అని ఎక్స్ వేదిగా ట్వీట్ చేశారు.డాక్టర్ దాసోజు ముఖ్యమంత్రిని కోరారు.

# చిత్రసీమ దిగ్గజం బెనగల్ కన్నుమూత

**శ్యామ్ బెనగల్‌గా ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ వాసి**



ముంబై- నీలగిరివార్త : భారతీయ సినీ పరిశ్రమ మరో దిగ్గజాన్ని కోల్పోయింది. తెలంగాణ ఆత్మని తెరపై ఆవిష్కరించిన అతికొద్ది గొప్ప డైరెక్టర్లలో ఒకరైన శ్యామ్ బెనగల్ సోమవారం సాయంత్రం మృతి చెందారు. కొంతకాలం గా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. అంకుర్, భూమిక, నిషాంత్, కలుగ్, మంతన్ సహా ఎన్నో సినిమాలను తెరకెక్కించారు. 1934లో డిసెంబర్ 14న హైదరాబాదు తిరుమలగిరిలో జన్మించిన ఆయనను పద్మశ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే సహా పలు అవార్డులు వరించాయి. శ్యామ్ బెనగల్‌గా ప్రఖ్యాతిగాంచిన బెనగల్ల శ్యామ్‌సుందరరావు హైదరాబాద్‌లోని తిరుమలగిరిలో 1934 డిసెంబర్ 14న జన్మించారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎం.ఎ. ఎకనామిక్స్‌లో పట్టా పొందారు. 1959లో ముంబయి కేంద్రంగా ఉన్న ఓ యాడ్ ఏజెన్సీలో కాపీరైటర్‌గా పనిచేశారు. మరో సంస్థలో క్రియేటివ్ హెడ్‌గా కొనసాగారు. 1962లో తొలి గుజరాతీ డాక్యుమెంటరీ రూపొందించారు. దశాబ్దం తర్వాత ఫీచర్ ఫిల్మ్‌ను ఆయన తెరకెక్కించారు. అనంత్ నాగ్, షాబానా అజ్మీ ప్రధాన పాత్రలో రూపొందిన ఆ చిత్రమే 'అంకుర్'. సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో జాతీయ అవార్డు అందుకుంది. 'నిషాంత్', 'మంథన్', 'భూమిక', 'సమర్', 'హరి- భరీ', 'మండి'.. ఇలా బెనగల్ దర్శకత్వం వహించిన దాదాపు అన్ని సినిమాలు అవార్డు దక్కించుకోవడం విశేషం. ఆయన డైరెక్షన్‌లో వచ్చిన చివరి చిత్రం 'ముజిబ్: ది మేకింగ్ ఆఫ్ ఏ నేషన్' గతేడాది విడుదలైంది. పలు లఘు చిత్రాలు, ధారావాహికలకూ బెనగల్ దర్శకత్వం వహించి తనదైన ముద్ర వేశారు. పద్మశ్రీ, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ వంటి అనేక జాతీయ అవార్డులు అందుకున్నారు. ఈ లెజెండరీ దర్శకుడి మరణం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ పలువురు ప్రముఖులు, అభిమానులు సంతాపాలు తెలిపారు. బెనగల్ మృతికి ప్రధాని మోడీ సహా ప్రముఖులు సంతాపం తెలిపారు.

# రేవంత్ అడ్డాలో డీకే అరుణ హల్‌చల్!

- లగచర్ల రైతులకు ఎంపీ పరామర్శ
- ప్రైవేట్ కంపెనీ కోసం రైతులను కొట్టిస్తారా?
- అధర్మంగా రాత్రికి రాత్రి అరెస్ట్ చేస్తారా
- రైతులను ఇబ్బంది పెట్టడం చూస్తే కన్నీళ్లు వచ్చాయి



బ్యూరోచీఫ్ - నీలగిరివార్త : అమాయక రైతుల్ని ఇబ్బంది పెట్టడం చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయి. మీకు నేనున్నా రైతులెవరూ భయపడొద్దు అని లగచర్ల పరిసర ప్రాంత ఫార్మా బాధిత రైతులకు మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ భరోసా ఇచ్చారు. ఒక ప్రైవేట్ కంపెనీ కోసం అమాయక రైతుల్ని ఇబ్బందులకు గురి చేయడం చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయని చెప్పారు. కొడంగల్‌పై రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేగా ఎంత బాధ్యత ఉందో? మహబూబ్ నగర్ ఎంపీగా తనకు అంతే బాధ్యత ఉందని వివరించారు. ఈ మారుమూల గ్రామాల్లో ఫార్మా పెడితే ఇక్కడి ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్లతోపాటు పరిసర గ్రామాలఫార్మా విలేజ్‌కు వ్యతిరేకంగా ఉద్యమించి జైలు నుంచి బెయిల్‌పై విడుదల అయిన రైతులను డీకే అరుణ పరామర్శించారు. ఈ సందర్భంగా లగచర్ల గ్రామాన్ని సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం లగచర్ల బాధిత రైతులను పరామర్శించగా కలక్టర్ దాడి సంఘటనను రైతులను అడిగి తెలుసుకున్నారు. అరెస్ట్ చేసిన పరిస్థితులు పోలీసులు వ్యవహరించిన తీరు ఎంపీ అరుణకు చెప్పుకుని రైతులు కన్నీరు పెట్టుకున్నారు. లగచర్ల ఉదంతం తీవ్ర ఆవేదనకు గురి చేసింది. లగచర్లతో పాటి పరిసర తండాలలో భూములు సేకరించి ఫార్మా పెట్టాలని చూశారు. ఆరోజు ఘటన తర్వాత అధర్మంగా రాత్రికి రాత్రి దాడులు చేసి భయపెట్టి అరెస్ట్ చేశారు అని డీకే అరుణ వివరించారు. ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా? అరెస్టులు చేసిన మా భూములు ఇవ్వబోమని పట్టుదలతో ఉన్నారని రైతులను అభినందించారు. రైతుల అభిప్రాయాలు గౌరవించాలని భూములు లాక్కోవడం సరికాదని స్పష్టం చేశారు. ఫార్మా ఇండస్ట్రీ ముఖ్యం కాదని వారు నమ్ముకున్న భూములు ముఖ్యమని గుర్తించాలని రేవంత్ రెడ్డికి సూచించారు. భూములు ఇవ్వమని రైతులను కొట్టి పీడించిన తీరు సహించరానిది. ఒక ప్రయివేట్ కంపెనీ కోసం అమాయక రైతులను ఇబ్బందులు ఇబ్బంది పెట్టడం చూస్తుంటే కన్నీళ్లు వచ్చాయి. ఒక ప్రైవేట్ కంపెనీ కోసం నీకు ఓట్లేసిన గెలిపించిన రైతులను కొట్టిస్తారా?' అంటూ రేవంత్ రెడ్డిపై ఎంపీ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 57 మందిలో 24 మంది విడుదలవగా మరో 15 మందికి కూడా బెయిల్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లగచర్ల రైతులను కలుస్తానంటే అడ్డుకున్నారు. ఇక్కడి రైతులు వారి తరపున పోరాడుతున్న నా పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరం అని పేర్కొన్నారు. ఇక్కడికి నేను వస్తే ప్రభుత్వానికి ఎందుకు అంత భయమో? అర్థం కాలేదని సందేహం వ్యక్తం చేశారు.

## పంచాయతీల్లో రిజర్వేషన్ల పర్వం

**మొదటిపేజీ తరువాయి..**

చేర్పులు ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు ఆయా మున్సిపాలిటీల లోనూ వార్డు మెంబర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశాలు ఉందని తెలుస్తోంది. చట్టసవరణలో పలు కీలకాంశాలున్నట్లు తెలుస్తోంది. పంచాయతీరాజ్ చట్టాన్ని తాజాగా సవరించడం ద్వారా రిజర్వేషన్ల అంశంతో పాటు పలు ఇతర నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. ఇక పంచాయతీరాజ్‌లో ఒకే విడత రిజర్వేషన్ విధానం అమల్లోకి వస్తుంది.పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగమైన గ్రామపంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లలో రిజర్వేషన్లు ఇక నుంచి ప్రతిసారి ఎన్నికల సమయంలో మారనున్నా యి. గత ప్రభుత్వంలో చేసిన చట్ట సవరణ వల్ల రిజర్వేషన్లు రెండు పర్యాయాలు అమల్లో ఉండగా, దీనిని తొలగిస్తూ పంచాయతీ రాజ్ చట్టంలో సవరణలు చేశారు. దీంతో ఐదేళ్లకో సారి పంచాయతీ ఎన్నికలు జరిగితే అప్పుడు మరోసారి రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటిస్తుంది.

**ప్రతి మండలానికి అయిదుగురు ఎంపీటీసీలు**

ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపిటిసిలు ఉండేవిధంగా ప్రభుత్వం ఈ చట్టంలో సవరణ చేసింది. ప్రస్తుతం ఉన్న చట్టంలో జనాభా ప్రాతిపదికన ఉండడంతో కొన్ని చోట్ల ఇద్దరు, ముగ్గురు, మరికొన్ని చోట్ల ఐదుగురు, మరి కొన్ని చోట్ల పది మంది ఎంపిటిసిలు ఉన్నారు. దీంతో ముగ్గురు ఎంపిటిసిలు ఉన్నచోట్ల పరిపాలనాపరమైన కొన్ని ఇబ్బందులు తలెత్తుతుండడంతో ఈ నిబంధనను సవరించాలని ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాలు ప్రభుత్వంపై చాలా రోజులు గా ఒత్తిడి తెచ్చాయి. దీంతో చట్టసవరణకు ప్రతిపాదించిన అంశాల్లో ఇక నుంచి ప్రతి మండల పరిషత్ పరిధిలో కనీసం అయిగురు ఎంపిటిసిలు ఉండేలా నిబంధనను పొందుపర్చారు.

**కలక్టర్లకు ఉప సర్పంచ్‌ను తొలగించే అధికారం**

గత ప్రభుత్వంలో అమల్లో ఉన్న చట్టంలో పేర్కొన్న నిబంధనల్లో ముఖ్యమైనది కలక్టర్‌కు పంచాయతీలకు ఉన్న అధికారం. సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తి ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయక పోవడం, నిధుల దుర్వినియోగానికి పాల్పడితే ఆ సర్పంచ్‌ను సస్పెండ్ చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉండేది. అయితే ఆ తర్వాత ఉప సర్పంచ్‌గా ఉన్న వ్యక్తి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు అతడు కూడా అవినీతికి పాల్పడితే తొలగించే అధికారం కలక్టర్‌కు ఉండేది కాదు. దీనిపైనా సర్పంచ్‌ల చాంబర్, ప్రజాప్రతినిధుల సంఘాల నుంచి అనేక ఫిర్యాదులు విజ్ఞప్తులు రావడంతో పంచాయతీరాజ్ చట్టసవరణలో ఈ అంశాన్ని చేర్చింది. తాజా సవరణల్లో సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించే ఉప సర్పంచ్‌ను కూడా సస్పెండ్ చేసే అధికారం కూడా కలక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది.

**ఎన్నికల వ్యయ వివరాల సమర్పణలో వార్డు సభ్యులకు మినహాయింపు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు సైతం తమ ఎన్నికల ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించా ల్సి ఉండేది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన సవరణల్లో భాగంగా వార్డు సభ్యులకు మినహాయింపు లభించింది. దీంతో ఇక మీదట జరిగే ఎన్నికల్లో వార్డు సభ్యులు ఎన్నికల ఖర్చులను సమర్పించాల్సిన అవసరం లేదు.

# వంగరలో నవోదయ విద్యాలయం

**పివి వర్ధంతి వేడుకల్లో మంత్రి పొన్నం**



హనుమకొండ- నీలగిరివార్త : నవోదయ విద్యాలయాన్ని వంగరలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. భీమదేవరపల్లి మండలం వంగరలో పీవీ నరసింహారావు 20వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వారసత్వం లేకుండా నాటి రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి పీవీ నర్సింహారావు అని మంత్రి పొన్నం తెలిపారు. భారతదేశానికి ఆర్థిక స్వాతంత్రాన్ని తెచ్చిన వ్యక్తి పీవీ అని చెప్పారు. ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అన్న ట్లుగా.. ప్రధాని అయినా తన ఊరి గురించే ఎక్కు వగా ఆలోచించిన వ్యక్తి పీవీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. ఇదిలావుంటే మానవీయ విలువలతో అందరూ కలిసి మెలిసి ఉంటూ.. ఎలాంటి ఘర్షణలు లేకుండా అందరూ ప్రేమ, ఆప్యాయతలతో ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం పర్యటించారు. హుస్నాబాద్‌లోని లక్ష్మి గార్డెన్స్‌లో తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, కౌన్సిలర్లు , సింగిల్ విండో చైర్మన్ శివయ్య , నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి హాజరైన ఫాస్టర్లు , క్రిస్టియన్ ప్రతినిధులు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మీ అందరి ఆశీర్వాదంతో ప్రార్థనలతో తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుందని అన్నారు. భవిష్యత్‌లో వచ్చే 4 సంవత్సరాలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపట్టేలా ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆర్డీవో స్థలాన్ని సేకరించి క్రిస్టియన్ల గౌరవాన్ని పెంచేలా.. వారికి భవన నిర్మాణ స్థలం అప్పగించాలని అన్నారు.



## కరతాళ ధ్వనుల నడుమ జయ ప్రకాష్ దంపతులు..

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని సింగరేణి పాఠశాల మైదానంలో సోమవారం జరిగిన సింగరేణి 136వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం దేవేందర్ స్వరూప రాణి దంపతులు పాల్గొన్నారు. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ అధికారి మేకల జయ ప్రకాష్ గీత దేవి దంపతులకు ఉత్తమ అధికారిగా బహుమతిని జిఎం దంపతులు అందజేశారు. విధుల్లో ఆదర్శప్రాయమైన అధికారిగా, తోటివారికి సహాయపడే మానవత్వం ఉన్న మహామూర్తి జయ ప్రకాష్ అంటూ ప్రజల కరతాళ ధ్వనుల నడుమ జయ ప్రకాష్ దంపతులు అవార్డు అందుకున్నారు. ఆపదలో ఉన్న అనారోగ్యంతో ఉన్న విధుల్లో ఉన్న విదేశాల్లో ఉన్న అధికారులకు, క్రింద స్థాయి ఉద్యోగులకు దిశ నిర్దిశం చేస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారు జయ ప్రకాష్. కాగా జయ ప్రకాష్ జీవిత భాగస్వామి గీత దేవిని అన్నం పెట్టే అమ్మ దేవమ్మ అంటూ ఆప్యాయంగా అమ్మ అంటూ సీవీక్ కార్మికులు పిలుస్తారు.

# బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం

- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ
- బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లలో తక్షణ మరమ్మత్తులు
- 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు



అమరావతి - నీలగిరివార్త : స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయపరమైన పోరాటం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై సమీక్షలో చర్చించారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. బీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్లకు తక్షణ మరమ్మతులు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. పింఛన్లు తొలగించడం లేదని.. ఇందుకు సంబంధించిన తనిఖీలు జరుగుతున్నాయని సీఎం స్పష్టం చేశారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్. శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. అందరికీ ఇచ్చేలా పథకాలు ఇస్తూనే.....వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా లబ్ది జరిగేందుకు పలు కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా బీసీల కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రుల కమిటీ ప్రాథమికంగా ఇచ్చిన సూచనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరికొంత కసరత్తు తరువాత...సాంకేతిక, న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఈ చట్టాన్ని తీసుకురావాలని సీఎం అధికారులకు సూచించారు. అదే విధంగా నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న హామీకి కట్టుబడి ఉన్నామని....దీనికి కూడా చట్టబద్ధత తెస్తామని సీఎం తెలిపారు. దీనిపై రానున్న రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని సీఎం అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బీసీలు స్థానిక సంస్థల్లో 34 శాతంగా ఉన్న రిజర్వేషన్లను కోల్పోయారని, రిజర్వేషన్లు 34 శాతం నుంచి 24 శాతానికి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తగ్గడంతో బీసీలు 16,500 పదవులకు దూరమయ్యారన్నారు. వీటిని పునరుద్ధరించేందుకు న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై సీఎం సమీక్షలో చర్చించారు. న్యాయపరంగా తిరిగి 34 శాతం రిజర్వేషన్లు పొందడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కోర్టు తీర్పులు పరిశీలించి.....న్యాయ పరంగా ముందుకెళ్లాలని సీఎం అధికారులకు సూచించారు.సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనబీసీ సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. బాలికల హాస్టళ్లు తక్షణమే మరమ్మతులు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# పంట రుణాల్లో వేగం పెంచండి

**మొదటిపేజీ తరువాయి..**

ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీకి.. ఫార్మా కంపెనీల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతున్నట్టు తెలిపారు. తెలంగాణ రైజింగ్.. ఆ కోణంలో బ్యాంకర్లు దీర్ఘ దృష్టితో ఆలోచించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయి త్వరలో టెండర్లు పిలవబోతున్నట్టు తెలిపారు. వ్యవసాయ రుణాల పంపిణీలో వేగం పెంచండి, సకాలంలో రైతులకు రుణాలు ఇవ్వకపోతే ప్రయోజనం ఉండదని తెలిపారు. 2024 ఖరీఫ్ సీజన్లో 54,480 కోట్ల రుణాలు లక్ష్యం కాగా 44,438 కోట్లు, 81.57 శాతం విడుదల చేశారు. రబీ రుణాల పంపిణీకి నెలరోజుల సమయం ఉన్నందున వేగం పెంచాలని కోరారు. బ్యాంకర్లు ఏ రాష్ట్రా అర్థికాభివృద్ధికైనా వెన్నుముక లాంటివారు.. జిడిపి పెరుగుదలకు కీలక భూమిక పోషిస్తున్న బ్యాంకర్లకు అభినందనలు తెలియజేశారు. బ్యాంకర్లకు రీపేమెంట్ పెరిగింది.. అప్పులు ఇవ్వడం తగ్గింది ఇది సహజానికి విరుద్ధంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్లు రైతు రుణమాఫీ కింద బ్యాంకులకు జమ చేశామని.. బ్యాంకర్ల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది తెలిపారు. టర్మ్ లోన్స్ విషయంలో లక్ష్యానికి మించి పని చేయడం అభినందనీయం అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ఎగ్జిబిషన్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని.. యాంత్రికరణ రుణాల విషయంలో బ్యాంకర్లు లిబరల్ గా ఉండాలని కోరారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంలోనూ బ్యాంకర్లు లిబరల్ గా ఉండాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకర్లు శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ పరిశ్రమల ద్వారా ఎక్కువ మందికి ఉపాధి.. పెద్ద మొత్తంలో వస్తువుల ఉత్పత్తి.. జిడిపి పెరుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణాలు ఇవ్వడం మూలంగా కొద్ది మంది చేతిలో ఆర్థిక వ్యవస్థ కేంద్రీకృతమవుతుంది.. కార్పొరేట్ కంపెనీలతోపాటు చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు విరివిగా రుణాలు ఇవ్వాలని కోరారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీలేనీ రుణాలు ఇస్తుంది.. రాబోయే ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు.

# మందమర్రికి మానవ హక్కుల సంఘం



నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో : నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న నలుగురు యువకులు సామూహిక ఆత్మహత్యాయత్నంకు పలుపడిన ఘటన ఇటీవల రామగుండం కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో చోటుచేసుకుంది. ఈ సంఘటనతో ఆదివారం నిజ నిర్ధారణకు రాష్ట్ర మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. తిరుపతయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పందిళ్ళ రంజిత్ కుమార్, ఉమ్మడి జిల్లా లింగాల రగౌత్వం రెడ్డిలు మందమర్రికి వచ్చి బాధితులను, పోలీసులను కలిసిన అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్యా ప్రయత్నాన్ని నలుగురు యువకులు చనిపోయే ఉద్దేశంతో చేయకపోయినా వేధింపుల పరిస్థితి నుండి ఎట్లా బయట పడాలో తెలియక ఈ ప్రమాదకర మార్గాన్ని ఎంచుకున్నారని అన్నారు. ఇదే కాలనీకి చెందిన ఆటో నడుపుకునే ఎరుకల కులానికి చెందిన మరో యువకుడు ఒక సంవత్సరం కింద పోలీసులు తన పై అనేక కేసులు బనాయిస్తున్నారని భయపడి పోలీస్ స్టేషన్లోనే తన శరీరంపై తనే పెట్రోల్ పోసుకుని అంటించుకున్నారని, ఒకసారి గొంతు కోసుకున్నారని తెలిపారు. చెంచు కాలనీ, విద్య నగర్ యువకులపై నమోదైన కేసులు తట్టుకోలేక భీతి గొలిపే పెనుగులాటల వెనుక చాలా సామాజిక, ఆర్థిక, వ్యవస్థాపరమైన అంశాలున్నాయి అని అన్నారు. విద్యానగర్ లోని ఎస్సీ ఎస్టీ కాలనీ అనేది అనేక ప్రాంతాల నుండి ఒకప్పుడు వలస వచ్చి, కాలరీ ఏరియాలో రోజు వారి కూలీ చేసుకొని బ్రతికే నిరుపేదలు నివసించే ప్రాంతం అని అన్నారు. నవంబర్ 15న ముప్పై వేల రూపాయల విలువైన 40 మీటర్ల కాపర్ వైర్ దొంగతనం కేసులో షారుఖ్ , శివ, రాజు, అజయ్ అనే నలుగురితో పాటు మరో ఐదుగురిని కలిపి తొమ్మిది మంది దొంగతనం చేసినట్టు ఎఫ్ఐఆర్ లో రాశారని అన్నారు. రిమాండ్ పూర్తి చేసుకుని బెయిల్ పై విడుదలైన వారిని నియమం పేరుతో వారానికి రెండు సార్లు స్టేషన్ కు పిలిపించి బెదిరిస్తూ, అవమానకరమైన పనులు చేపిస్తూ, కొత్త కేసుల్లో కూడా ఇరికించటానికి ప్రయత్నం చేస్తున్నారని భయపడి ఈ నలుగురు యువకులు ఈ ప్రయత్నం చేశారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చిన్న చిన్న నేరారోపణలతో నిమ్నకులాల పేదలపై అమలౌతున్న పోలీసు అత్యాచారాలపై హైకోర్ట్ జడ్జి నేతృత్వంలో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విద్యానగర్ కాలనీ యువకులపై పోలీసులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించకూడదని అన్నారు. మాటిమాటికీ వారి ఇంటి ముందు జీపులు పెట్టడం, ఫోన్లు చేసి పిలిపించటం, వారి తల్లిదండ్రులను అసభ్యంగా తిట్టడం, ఇతర కేసుల్లో నేరస్తులు దొరకనప్పుడు వీరిని చూపెట్టే ప్రయత్నం చేయటం వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి ఎస్సీ, ఎస్టీ కమిషన్, జిల్లా పరిపాలన అధికారులు కల్పించుకొని ఎంతో భవిష్యత్తు గల ఈ యువకులు తమ జీవితాన్ని గౌరవప్రదంగా గడిపే అవకాశాలను కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన వేతనంతో కూడిన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటం పౌరులందరికీ ఒక హక్కుగా ఉండాలి. రాష్ట్రంలో మద్యం, గుట్కాలు, గంజాయి మొదలగు వ్యసనపర సంస్కృతిని అరికట్టాలని డిమాండ్ చేశారు.

**మానవ హక్కుల వేదిక బృందంతో ముఖాముఖి**

కోల్ బెల్ట్ ప్రాంతంలో అనేక సంఘటనలు జరిగిన సామాన్యులు సమస్యలు ఎదురుకున్న నేపథ్యంలో రాని మానవ హక్కుల వేదిక ఆదివారం రావడం పట్ల కొందరు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కోల్ బెల్ట్ లో మావోయిస్ట్ రిక్యుర్మెంట్ కోసం హక్కుల సంఘాల పేరిట కొందరు మాజీ మావోయిస్టులు, సానుభూతి పరులు ఇటీవల కాలంలో ప్రయత్నం చేస్తున్నారని పోలీస్ ఉద్యోగుల నుండి ప్రధాన ఆరోపణ లేకపోలేదు. కోల్ బెల్ట్ ప్రాంతంలో మాజీ మావోయిస్టుల మితిమీరిన తీరుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులను నాటి తెరాస కావచ్చు నేటి కాంగ్రెస్ కావచ్చు ఎవ్వరు అధికారంలో ఉంటే వారిని గుప్పెట్లో పెట్టుకున్న మాజీ చరిత్ర కలిగిన వ్యక్తులు కోల్ బెల్ట్ లో కళ సర్పాలగా మరి పోలీస్ శాఖతో పాటు మిగిలిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులైన కొందరిని బలి పీఠంపై పెడుతుంది. సామాజిక, సేవా, బాధ్యత ముసుగులో రాజకీయం కోసం, గుర్తింపు కోసం, సరిగ్గా నడవడానికి ఇబ్బంది పడే వ్యక్తులు సంపాదన కోసం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న సంఘాలు అందులో సభయత్వంతో పోలీస్ స్టేషన్లలను సైతం పంచాయితీలకు కేంద్రంగా చేసుకోవడం బెల్ట్ వ్యాప్తంగా కనిపిస్తుంది. న్యాయాన్ని అన్యాయం, అన్యాయాన్ని న్యాయం చేయడంలో దిట్టగా మరి బలహీనులకో న్యాయం బలవంతులకు ఓ న్యాయం చేస్తూ సామాన్యులను జర్నలిస్టులను వేధింపులకు గురి చేయడంలో స్థానిక పెద్దలు ఉండటం విశేషం. మానవ హక్కుల సంఘం కుల సంఘాల ప్రాతిపదికన పని చేస్తాయి? లేక ప్రజలందరి కోసం పని చేస్తాయా? వంటి ప్రశ్నలతో చేసిన ముఖ ముఖీ మరో ప్రత్యేక కథనం మీ నీలగిరి వార్తలో త్వరలో..

## అల్లు అర్జున్‌కు పోలీసుల నోటీసులు

**విచారణకు హాజరు కావాలని ఆదేశం**

హైదరాబాద్ - నీలగిరివార్త : సినీనటుడు అల్లు అర్జున్‌కు చిక్కడపల్లి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసులో పేర్కొన్నారు. డిసెంబరు 4న సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రశ్నించనున్నారు. 'పుష్ప 2' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద విషాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీనికి సంబంధించి 18 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో అల్లు అర్జున్ 11వ నిందితుడిగా ఉన్నారు. డిసెంబరు 13న ఆయన్ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా.. న్యాయస్థానం రిమాండ్ విధించింది. అనంతరం రూ.50 వేల వ్యక్తిగత పూచీకత్తుతో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన పోలీసులు.. తొక్కిసలాట ఘటనపై మరింత లోతుగా విచారించే అవకాశముంది.

## రేవంత్ సీఎం.. సీక్రెట్ ఇదే!

**మొదటిపేజీ తరువాయి..**

ఆరోపణలుచేశారు.ఏ పార్టీలో ఉన్నా తొక్కుడు పదవులు పైన ఎక్కడం ఆయన నైజమని విమర్శించారు. ఎల్లకాలం ఇలాంటి సంస్కృతి సాగదని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ క్రూరమృగాల మధ్య నుంచి వచ్చాడని కిరాతకంగా వ్యవహరిస్తూ పేదలను, రైతులను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో 41 శాతం క్రైం రేట్ పెరిగిందని ధ్వజమెత్తారు. ఇది రేవంత్ రెడ్డి సాధించిన ప్రగతి అని విమర్శించారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడమే రేవంత్‌కు తెలిసిన పాలన అని హరీష్‌రావు విమర్శించారు.

## అప్పులు తీరేదెట్లా? తిప్పలు తప్పేదెట్లా?

**మొదటిపేజీ తరువాయి..**

సంస్థలకు ఉన్న రుణాలను దశలవారీగానైనా చెల్లించాలనీ, లేదంటే ముున్ముందు ఆయా సంస్థలకు ఇబ్బందులు తప్పబోవని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బకాయిలు, చెల్లింపులు, అప్పులపై ప్రజలకు భరోసా కల్పించాలంటే ప్రభుత్వం తక్షణమే నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలి. మరో రెండున్నర నెలల్లో 2025-26 వార్షిక బడ్జెట్ను ప్రతిపాదించాల్సిన తరుణంలో ఇందుకనుగుణంగా సర్కారు అడుగులేయాల్సి ఉంది. కొత్త సంవత్సరంలో జనవరి నుంచే వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలు, సంబంధిత సమావేశాలు జరగనున్న పరిస్థితిలో ప్రభుత్వం ఈ అంశంలో ఏ రకంగా ముందుకెళుతుందనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్న నేపథ్యం.

## పివికి ప్రముఖుల నివాళి

**మొదటిపేజీ తరువాయి..**

వ్యవస్థను పటిష్టం చేసేందుకు పీవీ అద్భుతమైన ప్రణాళికలు రూపొందించారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంతో పోటీ పడే విధంగా పీవీ కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న అనేక నిర్ణయాలను పీవీ అమలు చేశారని అన్నారు. ప్రస్తుత రాజకీయ నాయకులు పీవీ చూపించిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ దేవానికి దిశాదశ చూపిన నేతని అన్నారు. ఆయన సంస్కరణలు ఎప్పటికీ మరువలేనివన్నారు.

## రోడ్డు నాణ్యతను పరిశీలించిన పవన్

**మొదటిపేజీ తరువాయి..**

వెంటనే అభివృద్ధి చేయాలంటూ పవన్ ఆదేశాలు జారీ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు తుదిదశకు చేరుకోవడంతో పవన్ పరిశీలించారు. స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే జిల్లాలో పలు ప్రాంతాల్లో పర్యటించారు. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని మల్లాయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గం పరిధిలోని 44 గ్రామాల్లో రక్షిత మంచినీటి సరఫరా వ్యవస్థకు మరమ్మత్తులు చేపట్టారు. గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా సరిగా లేదన్న విషయం పల్లె పండుగ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ దృష్టికి గుడివాడ శాసన సభ్యుడు వెనిగండ్ల రాము తీసుకురాగా... రూ. 3.8 కోట్ల నిధులు కేటాయంచి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. ఫిల్టర్ బెడ్లు పూర్తిగా దెబ్బ తినడంతో పంచాయతీకి రూ. 4 లక్షల ఖర్చు చేసి ఫిల్టర్ బెడ్లు మార్పు చేశారు. 14 గ్రామాల పరిధిలో ఫిల్టర్ బెడ్ల మార్పు పక్రియ పూర్తి అయిన క్రమంలో సోమవారం పవన్ కళ్యాణ్ మల్లాయపాలెం రక్షిత మంచి నీటి సరఫరా కేంద్రం వద్ద క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు మంగళవారం 24-12-2024 03



# నేడు కామారెడ్డి జిల్లాలో ప్రచారం నిర్వహించనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.ప్రసన్న హరిక్రిష్ణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పర్యటన లో భాగంగా వాకర్స్ తో ముఖాముఖి, ప్రెస్ మీట్ , ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం ,స్టాఫ్ తో ముఖాముఖి, బార్ అసోసియేషన్ సభ్యులతో మీటింగ్ మరియు కామారెడ్డి పుర ప్రముఖుల తో వ్యక్తిగత సమావేశం మొదలగు కార్యక్రమాలు వుంటాయి, అందుబాటులో వున్న ప్రసన్న హరిక్రిష్ణ అభిమానులు , విద్యార్థులు మరియు శ్రేయోభిలాషులు పై కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

# ఆందోళన పడిన కలెక్టరేట్‌లోని పోలీసులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రజావాణి కార్యక్రమానికి ఓ వ్యక్తి పురుగుల మందు డబ్బాతో వచ్చాడన్న సమాచారం పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించింది. కామారెడ్డి కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి సందర్భంగా బీడీ కార్మికుల ధర్నా పిలుపుతో పోలీసులు బందోబస్తు చేపట్టారు. అయితే ప్రజావాణి కార్యక్రమానికి ఓ వ్యక్తి పురుగుల మందు డబ్బాతో వచ్చాడని సమాచారం తెలుసుకున్న పోలీసులు అలర్ట్ అయ్యారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేస్తూ లోపలికి పంపించారు. కలెక్టరేట్ మెయిన్ గేటు నుంచి మొదలుకుని ప్రజావాణి నిర్వహించే సమావేశ మందిరం వరకు పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ప్రజావాణి ముగిసేవరకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

# బీడీ కార్మికులకు రూ.4వేల జీవన భృతి ఇవ్వాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీడీ కార్మికులకు రూ. 4వేల జీవన భృతి ఇవ్వాలని ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాల కృష్ణ మాట్లాడుతూ.. బీడీ కార్మికులను ఆర్థికంగా ఆదుకుంటామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా.. ఇచ్చిన హామీ నెరవేర్చడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కేతవాత్ నాగరాజు నాయక్ ఎన్నిక



దేవరకొండ నీలగిరి వార్త

సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కేతావత్ నాగరాజు నాయక్ ను నియామకం చేస్తూ నియామక పత్రాన్ని అందజేసినట్టు వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు సేవాలాల్ బంజారా సంఘం 10 వ వార్షికోత్సవం మహాసభలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర కార్యదర్శి గా కేతవత నాగరాజు నాయక్ దేవరకొండ నియోజకవర్గ హంఖ్య తండ వాసి సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మోతిలాల్ నాయక్ రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్ నియమక పత్రం అందజేయడం జరిగింది మరియు రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



నాంపల్లి నీలగిరి వార్త డిసెంబర్ 23:

మండల పరిధిలోని దామెర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో ఇందిరమ్మఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటింటా సర్వేఈనెల 31 వరకు కొనసాగుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఏ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# ఒట్టేసి చెప్పిన మాటలు ఎటుపాయె

## సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు




నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 23:

మెదక్ పట్టణంలోని బి ఆర్ ఎస్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైస్తవులకు ఇచ్చే గిఫ్టులను కూడా ఇవ్వకుండా అన్యాయం చేసింది.క్రిస్టమస్ పండుగను అధికారికంగా జరిపిన తొలి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ తొలిరాష్ట్రం తెలంగాణ.

క్రైస్తవులు పండుగను సంతోషంగా చేసుకునేలా పండుగ తెల్లవారి బాక్సింగ్ డేను కూడా సెలవు దినంగా ప్రకటించి,రెండు సెలవు దినాలిచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ఆనేకే బాద్ బతుకమ్మ కా తోఫా బంద్ హెూగయా, రంజాన్ కా తోఫా బంద్ హెూగయా, క్రిస్మస్ కాబీ తోఫా బంద్ హెూగయా ఇలా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులకు అన్ని మతాల వారికి అన్యాయం చేశారు. రాష్ట్రంలో ఇవాళ ఎవరికీ శాంతి లేదు,భద్రత లేదురేవంత్ రెడ్డి ఏడాది పాలనలో ఒర్లుడు తప్ప, ఓదార్పు లేదు. ఏమన్నంటే పేగులుమెడలేసుకుంటా,చీరుతా, సంపుతా ,గోటీలాడు కుంటా, లాగుల తొండలు సొర్రగొడుత గివ్వే తప్ప ఒక వర్గాన్ని ఎవరినైనా ఓదార్చిండా?సర్వశిక్ష అభియాన్‌వాళ్లు రోడ్డు మీద ధర్నా చేస్తున్నరు. మీకు మాటిచ్చిన,యాడాదికో, ఆర్నెళ్లకో,మూడు నెల్లకో చేస్తా అని చెప్పి వారిని ఓదార్చడం లేదు. అడిగిన వాళ్లను అదరగొట్టుడు, ప్రశ్నించిన వాళ్లమీద పగబట్టుడు.. ఇదీ ఈ రాష్ట్రంలో ఇవాళ జరుగుతున్నది. అసెంబ్లీలో అడిగిన దానికి సమాధానం లేదు. రేవంత్ అడ్డగోలుగా అదరగొట్టే మాటలు మాట్లాడుతడు.

మాకు మైక్ ఇవ్వండి అని అడిగితే, మైక్ ఇవ్వద్దని స్పీకర్ కు చెబుతడు.అసెంబ్లీలో కూడా రేవంత్ రెడ్డి హద్దులు దాటి ప్రవర్తించిండు, అబద్ధాలు మాట్లాడిండు ఏదిపడితే అది అడ్డగోలుగా నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్పి సభను అపవిత్రంగా మార్చిండు మీ ప్రభుత్వం పాలసీలు ఏవి అని అడిగితే, పోలీసు వాళ్లను ఇంటికి పంపుతారు.చివరికి ఎందాక వచ్చిందటే పోలీసులు తమ పని తాము చేయలేక రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగింది, రికవరీ రేటు తగ్గింది.ఎంతసేపూ ప్రతిపక్షాల మీద, వారిని అణచివేయడం మీద, అక్రమ కేసులు పెట్టడం మీద, మా మీద నిఘా పెట్టడం మీద నీ పాలన నడుస్తున్నది.

ఏం జరిగింది నీ పాలనలో అంటే.. నిన్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఏడాది శాంతిభద్రతల మీద రిపోర్టు ఇచ్చిండు.కేసీఆర్ పాలనకంటే, రేవంత్ పాలనలో ఏడాదిలో 41శాతం క్రైమ్ రేటు పెరిగింది.నువ్వు మంచిగ పనిచేసినవా, లేదా అనడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలదా?గతంలో బీఆర్ఎస్ పాలనలో ఏడాది 25 వేల కేసులైతే %-% రేవంత్ పాలనలో ఏడాదిలో 35 వేల కేసులైనయి. జహంగీర్ పీర్ దర్గామీద కూడా ఒట్టుపెడితివి, మాట తిప్పితివి.ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టుపెట్టి మాట తప్పినవు రేవంత్ రెడ్డి. రుణమాఫీపై బ్యాంకర్ల మీటింగులో 49 వేల కోట్లు అన్నడు,బడ్జెట్లో 26 వేల కోట్లు అన్నడు. చివరకు 17 వేల కోట్లు అని,12 వేల కోట్లే ఇచ్చిండు.మహబూబ్ నగర్ లో 2,750 కోట్లు రుణమాఫీ ఏసేసిన అన్నడు, ఏదీ ఇంకా వేయలే 2 లక్షల మీద అప్పు ఉన్నోళ్లు జల్దీ కట్టుర్రి అన్నడు. రైతులు అవి కడితిరి,ఈ మిత్తి, ఆ మిత్తి ఏమై పోవాలె

పొద్దున పేపర్ చూస్తే, అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నరు, ఆ వార్త కలిచివేసింది. మెదక్ జిల్లాలో కూడా ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు.రేవంత్ పాలనలో దాదాపు నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కాంగ్రెస్ వచ్చినంక రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది.రైతుబంధు,రుణమాఫీ,అన్ని పంటలకు బోనస్ అన్నీ ఎగ్గొట్టినారు.45 లక్షల టన్నుల సన్న వడ్లు కొంటమని మంత్రి ఉత్తమ్ చెప్పిండు, కానీ, కొన్నది మాత్రం 18 లక్షల టన్నులే, వాళ్లలో ఇంకా కొందరు రైతులకు డబ్బులే రాలేదు. ధాన్యం దళారుల పాలైంది, రైతులు మూడు, నాలుగు వందల తక్కువకే ప్రేవేటుకు అమ్ముకున్నారు.నేను ఉత్తమ్ కుమార్ ను అడుగుతున్న మీరు కొంటా అన్న సగం వడ్లు ఏడపోయినయి? ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.వడ్లు కొనడం కూడా చేతగానిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ,బోనస్, రైతుబంధు రావాలంటే ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయండి అని అన్నారు.

# హాస్టల్‌లలో వంట చేసే కాంట్రాక్టర్ల ఛార్జీలు పెంచాలి

## ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు ఫిర్యాదు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త :



జిల్లాలో గల గురుకుల పాఠశాలలు, హాస్టల్లో,ఆదర్శ పాఠశాలలు, ప్రభుత్వ ఎస్సీ,ఎస్టి, హాస్టల్ల లో క్యాటరింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకు చార్జీలు పెంచాలని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.గత సంవత్సరం జూలైలో ఏర్పాటుచేసిన మెనూ ప్రకారమే చార్జీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మెనూ ఛార్జీలు పెంచకపోవడంతో క్యాటరింగ్ పనులు చేస్తున్న వారిపై విపరీతమైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉదయం నాలుగు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పనిచేయవలసిన అవసరం వస్తుందన్నారు. ప్రతిరోజు సిలిండర్లు అధికంగా వాడడం తొ అలాగే మెనూ ప్రకారం ధరలు పెరగడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రతిరోజు కావలసిన కూరగాయల మెనూ ప్రకారం అధికారులు ఒక పక్క కోరడంతో కూరగాయలు మార్కెట్లో లభించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారు మెనూలో సూచించిన కూరగాయలు మాత్రమే తేవాలని ఇతర కూరగాయలు మార్కెట్లో కొన్ని కూరగాయలు అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కూరగాయలు అందుబాటులో ఉన్నప్పుడు తేవడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాధికారులు నిక్కచ్చిగా మెనులో సూచించిన కూరగాయలు మాత్రమే తేవాలని వేరే కూరగాయలు తెస్తే చర్యలు తప్పవని వారిని హెచ్చరించడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అలాగే పెరిగిన కూరగాయల ధరల ప్రకారం తమకు చార్జీలు చెల్లించడం లేదన్నారు.గత ఏడాది పనులు చేసిన మెనూ ప్రకారమే చార్జీలు చెల్లించడంతో కూరగాయల రేట్లు పెరగడంతో భారం పడుతుందని వారన్నారు. మేస్ చార్జీలు పెంచిన ప్రభుత్వము కాంట్రాక్టర్లకు మాత్రం పెంచకపోవడం శోచ నీయమన్నారు.దీంతో క్యాటరింగ్ చేసే కాంట్రాక్టర్లు తీవ్ర నష్టం వాటిల్లోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ చార్జీలు పెంచిన విధంగా కేటరింగ్ చార్జీలు కూడా పెంచాలని వారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్యాటరింగ్ ప్రతినిధులు కృష్ణారెడ్డి విజయ్ కుమార్ ఎస్.కె రషీద్ సాయిలు, గోపాల్, హరి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజు కుటుంబానికి ప్రభుత్వ సహకారం అందేలా చూస్తా

## ఎంపిడిఓ సరోజ



నీలగిరి వార్త గరిడేపల్లి :

గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న నాగరాజు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించిన గరిడేపల్లి ఎంపిడిఓ సరోజ మాట్లాడుతూ.. నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం నుండి రావలసిన బెనిఫిట్స్ వారి కుటుంబం నుండి ఒకరికి ఉద్యోగం వచ్చేందుకు శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 10000 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో హరిసింగ్ , పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు, టైపిస్టులు పిచ్చయ్య వరుణ్ ఆఫీస్ సిబ్బంది దుర్గయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా ఐక్య సెమీ క్రిస్టమస్ వేడుకలు

## నియోజకవర్గ వ్యాప్తంగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే
## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
## పేద క్రిస్టియన్‌లకు డబల్ బెడ్ రూమ్లలో ప్రాధాన్యత
## కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన క్రిస్టియన్ సమాజం
## కేకు కోసి ఐక్య సెమీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్రవ్యాప్తంగా నిరుపేద క్రిస్టియన్ సంక్షేమా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపడుతుందని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని ఐక్య సెమి క్రిస్టమస్ వేడుకలను అధికారికంగా సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో ఆర్డీవో రమణారెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ను ఘనంగా స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రిస్టమస్ పండగ అని తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా పాస్టర్స్‌కు క్రిస్టియన్ సమాజానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. క్రిస్టియన్ సోదరులకు విందును ఏర్పాటు చేసి భోజనం చేశారు. ప్రేమ ఆప్యాయత అనురాగాలను పంచేటువంటి గొప్ప మనసు ఉన్న క్రిస్టియన్ సమాజం పండగను ఆనందల మధ్య జరుపుకోవాలని తెలిపారు. ప్రభుత్వం పేద క్రిస్టియన్ మైనార్టీల కోసం ఇందిరమ్మ ఇళ్లలో ప్రాముఖ్యత ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారని దేవరకొండ నియోజకవర్గం లోని చర్చిల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. క్రిస్టియన్ సమాజం కాంగ్రెస్ వెన్నంటి ఉన్నారని తనను అన్ని విధాలా కష్ట కాలంలో ముందుండి నడిపించారని క్రిస్టియన్ సమాజాన్ని రుణం తీర్చుకోలేనని తెలిపారు. తన సతీమణి జ్యోతి క్రిస్టియన్ ఆడబిడ్డ అని వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్,ఆర్డీవో రమణారెడ్డి దేవరకొండ డిఎస్పి గిరిబాబు, సిఐ నరసింహులు, ఎస్సై అజ్మీరా రమేష్, దేవరకొండ తాసిల్దార్ సంతోష్ కిరణ్, లతోపాటు అతిథులుగా పాస్టర్ కోనేరు ప్రభు ప్రసాద్ ,ఎస్డి జాన్, పాస్టర్ నాగిళ్ల క్రిస్టఫర్, పాస్టర్ పొట్ట ఆదాం, పాస్టర్ అమృతం, పాస్టర్స్ కే. వేణు, దేవరకొండ ఎంపీడీవో ఎస్. డి. డానియల్,ఐడి ప్రసన్న, సల్మాన్ రాజు, ఐడి ప్రసాద్, కోర్ర రామ్ సింగ్, ఎలీషా పాస్టర్, ఎర్ర జగన్, పొట్ట ఆదామ్, ఆర్. వంశీ ,రాజరత్నం ,సురేష్, 8 మండలాల తాసిల్దార్లు క్రిస్టియన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన చెందుతున్న మిర్చి రైతులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్తడిసెంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, అల్పపీడ ప్రభావముతో ఇటీవల కురిసిన ఒక మోస్తరు జల్లుతో, ఆకాశంలో మబ్బులు ఏర్పడంతో, పొలములో కోసిన పండు మిరపకాయలు కళ్ళలో రైతులు ఆరబోశారు. ఆకాశంలో మబ్బులు ఏర్పడడంతో, కలలో ఉన్న పండు మిర్చి తడుస్తాయని, కళ్ళలో ఆరబోసిన మిర్చి పైన పట్టాలు కప్పుతున్నారు. దీంతో పండు మిర్చి రంగు మారుతుందేమో అని, మిర్చి రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి తోటకు తెగులతోపాటు కాయ రంగు మారి, నాణ్యత తగ్గుతుందని, భయపడుతున్నారు. మిర్చికి సరైన ధర లేక, కోచిన కోత కూలీ కూడా రాక, పెట్టిన పెట్టుబడులు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు. కావున ప్రభుత్వం స్పందించి మిర్చికి కింటాకు 20 వేల రూపాయలకు పైన ధరను కేటాయించాలని ప్రభుత్వాన్ని మిర్చి రైతులు కోరుతున్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు20 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి ఘన నివాళి



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో సోమవారం రోజున పివి నరసింహారావు విగ్రహానికి రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం పివి గారిని స్మరించుకుంటూ మాట్లాడుతూ ఆయన సమస్త సమాజం మార్గ నిర్దేశకులు ఘన చరిత్రతో భాగమై చరిత్రను సృష్టించుకున్న ధ్రువతార ప్రజ్ఞ సీలి అనుక్షణం వెలుగు పంచి ఉమ్మడి రాష్ట్రాల ప్రజల మనసులో కాకుండా యావత్తు భారతదేశంలో ప్రజల మనసులో గుర్తుండే మహానేత తెలంగాణ ముద్దుబిడ్డ భారతరత్న గ్రహీత సరళీకృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి ప్రపంచీకరణ నేపథ్యంలో సంస్కరణలతో దేశానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించిన దార్శానిడని స్మరిస్తూ ఆయన దేశం ఆర్థిక సంక్షోభ దిశగా వెళుతున్న పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి పీవీ నరసింహారావు చేసిన కృషి మరువలేనిదని ఆయన 20 వర్ధంతి సందర్భంగా గుర్తు చేస్తూ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజ్ హనుమకొండ సి పి అంబర్ కిషోర్ జి కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ప్రముఖ సేవా తత్పరులు రాజూ మడిపడిగే




నీలగిరి వార్త హైదరాబాద్:

ఇటీవల సంధ్యా థియేటర్ ఘటనలో మృతి చెందిన రేవతి గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి భర్త భాస్కర్ గారిని కలిసి వైశ్య సమాజమంతా మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించి ఉడతా సాయంగా కొంత మొత్తాన్ని ఆర్థికంగా వారికి సహాయం చేయడం జరిగినది సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు ముఖ్యంగా వైశ్యులకు ఎక్కడ ఏ ఆపద ఉన్న .అండగా నేనున్నా అంటూ సిల్వెల్ అధినేతబండారు సుబ్బారావు అన్నకిహృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు సహకరించిన వారిలో కాశి కి ఇమ్మడి రమేష్ కి, రామ సత్యనారాయణ కి , ఆలపాటి శ్రీకర్ కి ,పబ్బతి రవి కి, రవి కొల్లిపర కి ,నరేష్ కి, డాక్టర్ శ్రీకాంత్ కి ,చికోటి దయాకర్, బుక్క శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు అని మడి పడిగే రాజు తెలియజేయడం జరిగింది.

# రాజన్న సన్నిధిలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్






నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాత్రి సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి రాగానే ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకుని సేవలో తరించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించగా ప్రోటోకాల్ ఏఈఓ అశోక్ లడ్డు ప్రసాదం అందజేశారు వారి వెంట పర్యవేక్షకులు రాజు, రాజేందర్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవునిపల్లిలో విడిసి ఆధ్వర్యంలో మల్లన్న ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం రోజు తెల్లవారుజామున అగ్నిగుండాలని శాశ్వతంగా ఏర్పాటు చేసిన అనంతరం పురోహితులు దండకం మధ్య గుడిమెట్ స్వామీజీ ఆజ్ఞ మేరకు భక్తులు అగ్నిగుండంలోంచి నడిచి తమనొప్పులు చెల్లించుకున్నారు. అనంతరం పురోహితులు మల్లికార్జున స్వామి ఆలయంలో అఖండ దీపారాధన, గణపతి పూజ, గౌరీ పూజ స్వస్తి హీ పుణ్యాహవాచనం చేశారు. అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతాలమ్మ మేడాలమ్మ ల కళ్యాణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తన్ని రావడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు గూడెల్లి గంగారం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉరుదొండ వనిత రవి, పోలీస్ కృష్ణాజి రావు, కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావు, సలహాదారులు కుసుమ సిద్దరాములు,వీడీసీ ఉపాధ్యక్షులు వంగ రాహుల్ కుమార్, నిట్టు లిం గారావు, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్ కుమార్, కోశాధికారి నాగళ్ళస్వామి( ధోని), మీసాల నవీను, చాకలి రమేష్, నీలం రాజలింగం, బోడోల్ల రాజేందర్ మీసాల శ్రీను, నందివర్ధన్, గంగాధర్ భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో పీవీ నరసింహారావు 20వ జయంతి



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం అంబేద్కర్ సంఘం నాయకులు సోమవారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి భారతరత్న, శ్రీ పీవీ నరసింహారావు 20వ జయంతి కార్యక్రమాలకు హాజరైన, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ కండె సుధాకర్.వారు ఈ సందర్భంగా పీవీ నరసింహారావుని స్మరించుకుంటూ, అయిన ఘాటు వద్ద పుష్ప గుచ్చాన్ని పెట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్ మాట్లాడుతూ భారతదేశానికి ప్రధాని అయిన మొట్టమొదటి తెలుగు గడ్డ ముద్దుబిడ్డ అని కొనియాడారు... ఈ దేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు,, బహుభాషా కోవిదుడు,,, జ్ఞానవంతుడు మేధావి పీవీ నరసింహారావు గారిని,, వారు ఈ దేశానికి ఐదు సంవత్సరాలు ప్రధాన మంత్రిగా ఎనలేని సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ సంక్లిష్టంగా ఉన్న పరిస్థితుల్లో సమర్థవంతంగా బాధ్యతలు చేపట్టి పార్టీకి పునర్ వైభవం తీసుకొచ్చారని కొనియాడారు.. ఈ దేశంలో గురుకులాల వ్యవస్థనవోదయ పాఠశాలలు అనే గొప్ప వ్యవస్థను ఈ దేశంలో ప్రవేశపెట్టినటువంటి మహనీయుడు,, భూసంస్కరణ చట్టం ద్వారా తను పుట్టిన స్వగ్రామం వంగర గ్రామంలో తన సొంత భూమిని నిరుపేద ప్రజలకు పంచిన మహా నాయకుడని,, బడుగు బలహీన అన్నగారిన పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమించేవాడనితను స్వార్థ రాజకీయాలకు వ్యక్తిగతస్వభా స్వలాభాల కోసం పోయే వ్యక్తికాదు. అనుక్షణం ఈ దేశ ప్రజల కోసం పనిచేసినటువంటి వ్యక్తి పీవీ నరసింహారావు తను చనిపోయి 20 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఈ దేశంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు తన సిద్ధాంతాన్ని పుణికిపుచ్చుకొని ప్రజాపాలనలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ జిల్లా నాయకులు తాళ్లపల్లి ఐలయ్య భీమదేవరపల్లిమండల నాయకులు ఎర్ర కార్తీక్ పాల్గొన్నారు..

# ఆర్య వైశ్యులకు అన్ని విధాలా తోడ్పాటును అందిస్తా

## - టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త






నీలగిరి వార్త హైదరాబాద్:-

ఆర్య వైశ్యులకు అండగా ఉంటూ వారికి అన్నీ విధాలా సహాయ సహకారాలు అందిస్తామని %ఙాజజ% ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.సోమవారం ముషీరాబాద్ లోని వాసవీ ఆర్య వైశ్య హాస్టల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ .సమావేశం మరియు 2025 నూతన సంవత్సర క్యాలెండర్ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్య వైశ్యులను ఏకం చేయడమే ఐవిఎఫ్ లక్ష్యం అని ఆర్య వైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన అన్నారు.ఎన్నో యేండ్ల కల ఆర్య వైశ్య కార్పొరేషన్ నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని ఆయన అన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుంది అని ఆయన అన్నారు.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నేషనల్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆర్య వైశ్యులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గంజి రాజమౌళి గుప్త, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ పబ్బ చంద్రశేఖర్ గుప్తా నివేదికను చదివారు. క్యాలెండర్ కమిటీ చైర్మన్ శ్రీ ముస్త్యాల సత్తయ్య క్యాలెండర్ గురించి ప్రసంగించారు. క్యాలెండర్ కమిటీ సభ్యులు శ్రీ కాచం కృష్ణమూర్తి , శ్రీ వర ప్రసాద్ ,శ్రీ చింతల రజినీకాంత్ , సభ్యులుగా వ్యవహరించారు. నూతనంగా మలక్ పేట డివిజన్ ప్రెసిడెంట్ సౌమ్య, జూబ్లీ హిల్స్ ప్రెసిడెంట్ సిద్ది స్వాతికి నియామక పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కోడిపాక నారాయణ, అడిషనల్ సెక్రటరీ కటకం శ్రీనివాస్, నీలా శ్రీధర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పాండు గుప్త గారు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త గారు ,ముషీరాబాద్ జోన్ వీరేందర్ గారు %ఛ% కార్యవర్గ సభ్యులు , అశోక్, ప్రవీణ్ గుప్త, పీఎస్ఆర్ మూర్తి, హైదరాబాద్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ వాడకట్టు శ్రీకాంత్ గుప్త, వివిధ జిల్లాల ప్రతినిధులు ,మహిళా కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఉప్పల స్వప్న , మహిళా కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి చందా భాగ్యలక్ష్మి , ప్రధాన కార్యదర్శి శ్రీమతి మంజుల గారు, అడ్వైసర్ మానిమాల , సరిత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సదస్సును విజయవంతం చేసిన కళాకారులకు కృతజ్ఞతలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల కార్యాలయం నందు తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 21 వ తేదీన శనివారం రోజున తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు జరిగిన సదస్సుకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులకు మరియు ఉద్యమకారులకు ముఖ్యంగా ఆహ్వానించిన వెంటనే తన సమ్మతి తెలియజేస్తూ విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ రావు గారికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి అలాగే ఉద్యమకారల మహిళా రాష్ట్ర కమిటీ సభ్యులకు కళాకారులందరికీ మరియు ఈ సదస్సుకు ముఖ్య అతిథుల విచ్చేసిన తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించిన తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల అక్కకి ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెలియా నాయక్ కవి గాయకుడు నేర్నాల కిశోర్ మరియు ఇతర ఉద్యమ నాయకులు పాల్గొని మరియు కళాకారులు పాల్గొని ఈ సదస్సున విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి తెలంగాణ ఉద్యమ కళాభివందనాలు తెలియజేస్తూ భవిష్యత్తులోని ఇలాగే మన ఐక్యతను చాటి చెప్పే విధంగా ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా 250 గజాల జాగా ఉద్యమ సారదులుగా గుర్తించి నెలకు 25వేల గౌరవ వేతనం అర్హులైన వారికి సాంస్కృతసారధిలో 1000 మంది కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశము కల్పించాలని కళాకారుల కుటుంబాలకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము మరోసారి ఈ కార్యక్రమంలో తన అమూల్యమైన సమయాన్ని కేటాయించి సదస్సును విజయవంతం చేసిన వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము ర్యాలీలో పాల్గొనే కళా ప్రదర్శన ప్రదర్శించిన కళాకారులందరికీ ప్రశంస పత్రం పంపించినైనది తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు ఉద్యమకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య కళాకారుల విభాగం జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ బుర్రి శంకరయ్య గుమ్మడి రాజేశం చిలుముల రమేష్ చారి వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలు మనవైపు చూస్తుస్తున్నాయి అంటే అది మన ప్రధాని మోడీయే కారణం



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలంలోని గోపాలపూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుతాఆడి చిరంజీవి అధ్వర్యంలో రాష్ట పార్టీ ఆదేశాల మేరకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని కోరడం జరిగింది అలాగే ఈరోజు యావత్ ప్రపంచం మనదేశాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయి అంటే దానికి కారణం మన నరేంద్ర మోడీనే అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంచర్ల శంకరయ్య, పల్లెపాటి మధుకర్, చిదురాల వెంకటేష్, అంబిరు శ్రీనివాస్, సుకినే సుధాకర్ రావు, జల్లి అజయ్, ప్రణయ్ భార్గవ్, శ్యాం, కిరణ్, వేణు, సత్తయ్య, రమేష్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి 100 కోట్లు నిధులు కేటాయించాలి

## మెదక్ పట్టణ కన్వీనర్,5 వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:డిసెంబర్ 23:



ఈనెల 25న బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మెదక్ చర్చి సంబరాలకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమం త్రి కి మెదక్ పట్టణ కన్వీనర్,5 వ వార్డ్ కౌన్సిలర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణ అభివృద్ధి కోసం 100 కోట్ల రూపాయల నిధులు ఇవ్వాలని కోరుతున్నామని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నికల సందర్భంగా మెదక్ పట్టణానికి ఇచ్చిన స్పెషల్ డెవలప్మెంట్ 50 కోట్ల రూపాయలు టి యు ఎఫ్ ఐ డి సి గ్రా%శీ%టు లో మరో 20 కోట్ల రూపాయలు ఇచ్చినందున ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవడంతో ఈ ప్రభుత్వం ఆ నిధులను రద్దు చేయడం జరిగిందని ఆయన అన్నారు కావున మెదక్ పట్టణానికి విచ్చేస్తున్న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ పట్టణ అభివృద్ధి పైన మెదక్ ప్రజల పైన ప్రత్యేక శ్రద్ధ చూపించి 100 కోట్ల రూపాయలు పట్టణ అభివృద్ధికి ఇవ్వాలని మెదక్ పట్టణ ప్రజలు చిరకాల కోరిక అయిన ఔటర్ రింగ్ రోడ్డు కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఇవ్వాలని మెదక్ పట్టణ ప్రజల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులను కోరుతున్నామని ఆయన అన్నారు.అలాగే ముఖ్యమంత్రిని కలిసే అవకాశాన్ని కల్పిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రికి మెదక్ అభివృద్ధి కి నిధుల కోసం వినతి పత్రాన్ని ఇస్తామని ఆయన తెలిపారు.

# క్రిస్టియన్ సోదర సోదరీమణులకు నిర్వహించిన విందు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదర సోదరీమణులకు నిర్వహించిన విందు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ డైరెక్టర్లు ఖమ్మం గణేష్ మానుపాటి పరశురాములు డిస్ట్రిబ్ మైనార్టీ ఆఫీసర్ సర్వర్ వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ వేములవాడ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పులి వాహనంపై అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త డిసెంబర్ 23.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, దోర్నాల గ్రామంలో శ్రీశైలం రహదారిలో వెలసిన అయ్యప్ప స్వామినీ, అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఊరేగింపుతో దోర్నాల పురవీధులలో అంగరంగ వైభవంగా పులి వాహనంపై అయ్యప్ప స్వామిని తాళ మేళాలతో, దప్పులతో, హరిహరపుత్ర అయ్యప్ప, స్వామియే శరణమయ్యప్ప అంటూ భజన చేసుకుంటూ ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. పంచరంగుల విద్యుత్ దీపాలంకరణతో, అయ్యప్ప మాలాధారణ,అయ్యప్ప స్వాములు, హర హర పుత్రుడు అయ్యప్ప, శరణమయ్యప్ప, విల్లాల వీరనే, మణికంఠ స్వామి, నామస్వరన చేస్తూ నృత్యం చేసుకుంటూ దోర్నాల పురవీధులలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా, గ్రామోత్సవం నిర్వహించారు, భక్తులు కాయ కప్పురాలు. సమర్పించి తీర్థ ప్రసాదములు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, కన్య స్వాములు,భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బంగారు నంది పురస్కారంను అందుకున్న డాక్టర్ తాళ్లపల్లి బాస్కర్ గౌడ్



ఎల్బీనగర్ నీలగిరి వార్త (డిసెంబర్ 23):

రవీంద్ర భారతిలో అదివారం రాత్రి వల్లూరి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోందడరాం ,పౌండేషన్ చైర్మన్ రామకృష్ణ గౌడ్, మల్కాజ్‌గిరి జడ్జి మదుసూదన్ రావు, మిస్ యూనివర్స్ సృజనలు జాతీయ బంగారు నంది పురస్కారం ను తాళ్లపల్లి బాస్కర్ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ తాళ్లపల్లి భాస్కర్ గౌడ్ కరోనా సమయంలో సమాజ సేవలో భాగంగా తన వంతు ప్రజలకు బియ్యం నిత్యవసర వస్తువులు ప్రతి ఒక కుటుంబానికి అందజేయడం జరిగిందని, వారి సేవలు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు, పుస్తకాలు ఎన్నో రకాలుగా సంవత్సరానికి ఎంతో మంది అనాధ పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న భాస్కర్ గౌడ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. అమెరికా యూనివర్సిటీ వారు కూడా జనవరి నెలలో సోషల్ సర్వీసు విభాగంలో పీహెచ్డీ గౌరవ డాక్టరేట్ ను యూనివర్సిటీ వారు ప్రకటించారు. ఈ అరుదైన గౌరవం వందలో ఒకరికి లభిస్తుంది సమాజ సేవలో మరింత బాధ్యతతో ముందుకు వెళ్తానని భాస్కర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక యువత ఆంజనేయులు, సరస్వతి, ఉపవాసాకులు,దైవజ్ఞ శర్మ, చైర్మన్ శ్రీనివాస్ రాజు, పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పి తీరాలి

**బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తుంది**

**ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలను ఖండించారు. ఆయన మాట్లాడుతూ. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పదేపదే అంబేద్కర్ అని మాట్లాడం సరైన పద్ధతి కాదని కనిపించిన దేవుడు కన్నా కనిపించిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన ఇచ్చిన జీవోలతోనే నేడు ప్రపంచంలో మానవులు ఎక్కడైనా సుఖసంతోషాలుగా ఉద్యోగాలు చేసుకుంటూ రాజకీయ పార్టీలు పెట్టి తన ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకునే హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓటు హక్కును కల్పించడం జరిగిందని పేర్కొన్నారు అంతటి మహోన్నతమైన వ్యక్తిని మీరు కించపరిచినట్లు మాట్లాడడంపై త్రీవరంగా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిస్తే దేశం సహించబోతున్నారు అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షా కచ్చితంగా క్షమాపణ చెప్పి తీరాలని వారు డిమాండ్ చేస్తున్నారు మతోన్మాదం మంత్రికి బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటూ దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే బే షరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ధారూర్ కేజీబీవీ సందర్శించిన రాజేందర్ గౌడ్

**విద్యార్థులను కల్వకుండా అడ్డుకున్న స్థానిక ఎంఈఓ**

**ఎంఈఓ మాట వినకుండా విద్యార్థులతో చర్చించి వారి సమస్యలు తెలుసుకున్న రాజేందర్**

**ఉపాధ్యాయులు టైం కు రాక పాఠశాలు సరిగా చెప్పడం లేదు**

**ఇట్లా అయితే పదవ తరగతి పాస్ అవ్వడం ఎలా అని కేజీబీవీ విద్యార్థుల ఆవేదన**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధరూర్ మండలంలోని కేజీబీవీ విద్యార్థుల వసతి గృహాన్ని సందర్శించి పలు సమస్యలపై ఆరా తీసిన రాజేందర్ గౌడ్.కేజీబీవీ ప్రాంగణంలో శిధిలావస్థలో ఉన్న పాత భవనం నుండి పాములు తేళ్ళు వస్తున్నాయని, కోతులు వస్తున్నాయని, 15 రోజుల నుండి ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోగా వారికి పాఠ్యాంశాలు చేప్పేవారు లేరని, త్వరలో వారికి బోర్డ్ ఎగ్జాం ఉందని, పాఠ్యాంశాలు తెలువకుండా ఎలా చదువుకొని పాస్ అవ్వాలని 10వ తరగతి విద్యార్థులు తమ అయోమయ పరిస్థితిని వివరించారు.విద్యార్థుల సమస్యల పట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ అక్కడే ఉన్న ఎంఈఓ కు రాజేందర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు.

# ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా మాదాపూర్ డివిజన్ పరిధిలో గల చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్‌లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టు మెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీల లో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో . (చంద్ర రాజేశ్వరరావు) ఫౌండేషన్ డైరెక్టర్ (మహిళా విభాగం) జ్యోస్యభట్ల కల్పన, ట్రెజరర్ సి.ఆర్. ఫౌండేషన్ వి. చెన్నకేశవ రావు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా సీఎం కప్

**వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి**

**వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గ్రామీణ, మండల జిల్లా స్థాయిలో క్రీడలలో ప్రతిభ ఉన్న వారిని పల్లె నుంచి ప్రపంచ స్థాయికి ప్రోత్సహించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరున సీఎం కప్ క్రీడలు నిర్వహించడం జరిగిందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. గత 16వ తేదీన వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్లో ప్రారంభమైన ఈ క్రీడలు.. డిసెంబర్ 23 వరకు నిర్వహించడం జరిగింది. సోమవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా చైర్ పర్సన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఆటలను తిలకించారు. సీఎం కప్పులో జిల్లా నుంచి దాదాపుగా 3,000 మంది పాల్గొనడం జరిగింది. వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, బాక్సింగ్ తో పాటు వివిధ రకాల అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారిని ఈనెల 27వ తేదీన రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం కప్ పోటీలకు పంపడం జరుగుతుందని చైర్ పర్సన్ వెల్లడించారు. క్రీడాకారులకు వికారాబాద్ ఎమ్మెల్యే మరియు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముక్తహర్ షరీఫ్, డిస్టిక్ యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లు, క్రీడాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన బచ్ పన్ స్కూల్ యాజమాన్యం

**కరెస్పాండెంట్. రాజ్యలక్ష్మి, ప్రిన్సిపల్ శ్వేత ప్రశాంతి**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

గణిత శాస్త్ర సరస్వతికి నమోనమామి.... అగణిత మానీ ' ఘనతను సదాస్మరామి.శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (1887 డిసెంబర్–22 –1920) ఏప్రిల్ 2 బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప మేధావులలో ఒకరు. గణిత విశ్లేషణ. సంఖ్యా శాస్త్రం. అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న జాతీయ గణిత దినోత్సవం పురాణ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకుంటారు. 202 లో మాజి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ జీ. గణిత శాస్త్రానికి రామానుజన్ చేసిన అసాధారణ సేవలకు నివాళులర్పించేందుకు ఈ రోజును నియమించారు.ఇలాంటి గొప్పదినాన్ని మాబట్పన్ పాఠశాలలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.

3.మా చిన్నారులు గణితానికి సంబంధించిన అంశాలతో ఈ రోజు . తమ ప్రదర్శనలను ఎంతో చక్కగా వివరించారు. ముఖ్యంగా – రామానుజన్ సేవలను గురించి మా విద్యార్థులు వివరించారు దీనిలో జామెట్రి పార్క్, ఫ్రాక్షన్స్, మ్యాజిక్ బోర్డ్, మెమోరీగే క్యాలెండర్, మ్యాథ్స్ స్టాల్, క్లాక్, యల్, సి. యమ్. మోడల్స్, ఫన్ గేమ్స్,మేజర్స్ ఆఫ్ టైమ్, కారెన్సీస్, ప్లేన్ షాప్స్ ఇలాంటి మారెన్నో ఆటలతో ఈ రోజు గొప్పగా ప్రదర్శించడం జరిగింది.

బచ్ పన్ పాఠశాల కరెస్పాండెంట్ అయినటువంటి శ్రీమతి రాజ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ శ్వేత ప్రశాంతి , పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో జాతీయ గణిత నినోత్సవాన్ని కావ్యాదలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ రోజున విద్యార్థుల తల్లిదండ్రులు గణితదినోత్సవ ప్రదర్శనకు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సందయ్య చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయం

**చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కంటే స్టేడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం, ఖాజా గూడా ప్రభుత్వ పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ,రవి కుమార్ యాదవ్,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు రేపు జరగబోయే పరీక్షలను దుష్టిలో పెట్టుకొని ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎంతో మంది ధనికులు ఉన్నారు కానీ సహాయం చేసే కొద్ది వారిలో సందెయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ తన వంతుగా గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతూ అన్ని విధాలుగా ఆదుకోవడంలో ఈ ట్రస్ట్ నిర్వాహకులు ముందంజలో ఉండడం అభినందనీ యమని తెలుపుతూ పేద ,మధ్యతరగతి విద్యార్థిని ,విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే మోడల్ పేపర్ తయారు చేయించి ఎవరైతే చదువులో వెనుకబడి ఉన్నారో వారికి ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు విద్యార్థులంతా ఈ మెటీరియల్ ని చక్కగా వినియోగించుకొని మంచి మార్కులు సంపాదించి ఈ పాఠశాలకు, ఉపాధ్యాయులకు, ట్రస్టు నిర్వాహకులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి మా ట్రస్ట్ అందిస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్ బాగా సద్వినియోగపరచుకొని మంచి మార్కులు సాధించాలని రాబోయే రోజుల్లో కూడా ఈ నిరుపేద విద్యార్థులకు మా ట్రస్ట్ తరపున అనేక సేవా కార్యక్రమాలు చేసి వారు అభివృద్ధి పథంలో నడిచే విధంగా కృషి చేస్తామని ట్రస్టు నిర్వాహకులు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాజ్ కుమార్,చంద్రశేఖర్ రెడ్డి,నరేందర్ ముదిరాజ్, కృష్ణ,నరేందర్ యాదవ్,హనుమంతు నాయక్ శ్యామ్,రమేష్,అమర్ యాదవ్, సామ్రాట్ గౌడ్ ,తిరుపతి,మల్లేష్ ,రాజు,నిర్మల ,భారతి, కల్పన మొదలగు వారు పాల్గొన్నారు.

# నారే గూడెం గ్రామంలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

**గ్రామంలో మహిళలు మైసమ్మ ఊరడమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నారెగూడ లో ఘనంగా మైసమ్మ, ఊరడమ్మా భోనాలు. మండల పరిధిలో ని నారెగూడ గ్రామం లో ఇటీవల నిర్మించిన మైసమ్మ, ఈదమ్మ దేవాలయాల ప్రారంభోత్సవం, గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం బోనాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు పర్మయ్య, తిరుపతి రెడ్డి, గ్రామ పెద్ద రఘునందరెడ్డి, నాగిరెడ్డి, మైపాల్ రెడ్డి, అనంతయ్య, హన్మయ్య, శివరాజ్, శేఖర్ రెడ్డి, గోపాల్, బాలరాజ్, దేవకుమార్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ కేంద్రంలోని రైతు దినోత్సవం

**రైతులను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు**

**కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి**





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో. రైతు ఉంటేనే రాజ్యం ఉంటుంది రైతు లేని రాజ్యం ఎన్నటికీ అభివృద్ధి చెందినట్లు చరిత్రలో లేదని పేర్కొన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు ఏ ప్రభుత్వమైనా తగిన దిగుబడి ఆదాయం వచ్చే విధంగా ఆదరించాలని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేయడంలో ముందుంటుందని పేర్కొన్నారు రైతులంతేనే కాంగ్రెస్ ప్రభుత్వమని ఇందిరమ్మ రాజ్యంలో రైతులను ఎంతగానో అభివృద్ధిచే చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నే పేర్కొన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో.రైతులను అన్ని విధాలుగా ఆదుకొనడంలో కష్టపడి పని చేస్తుందని పేర్కొన్నారు. బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి ,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శివప్రసాద్,మండల జనరల్ సెక్రెటరీ ఏక్బాల్, కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్,సీనియర్ నాయకులు తలారి రాజు,అశోక్,యాదయ్య,శామయ్య, ప్రభాకర్, సంగమేష్,గౌండ్ల సురేష్ గౌడ్,రాములు, గోపాల్, శివరాజ్, గోపాల్, బుచ్చయ్య, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ టిప్పు సుల్తాన్, అద్నాన్, భుజంగం,రాజశేఖర్,మాణిక్యం,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి

**మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా**



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్షా చేసిన వివాస్పందన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోకపోతే అమిత్ షాకు తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నవాబ్పేట్ మండల నాయకులు పేర్కొన్నారు అదేవిధంగా అంబేద్కర్ ఇచ్చిన జీవోలతో పార్టీలు పెట్టుకొని ఉన్నత స్థాయిలో ఉన్న మీకు అంబేద్కర్ పెట్టిన భిక్షాన్ని పేర్కొన్నారు అలాంటి దేవుడిని విమర్శించే విధంగా మాట్లాడడం నీ మూర్ఖత్వానికి వదిలేస్తున్నామని కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు అంబేద్కర్ అంటేనే దేవునితో సమానం అని ఆయన ఇచ్చిన జీవోలతోనే ప్రపంచంలోని ప్రతి మానవుడు సొంత హక్కులతో జీవిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు తలారి శేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి ,, మండల జనరల్ సెక్రెటరీ ఇక్బాల్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీధర్, సీనియర్ నాయకులు తలారి రాజు, అశోక్, యాదయ్య, శ్యామయ్య, ప్రభాకర్, సంగమేశ్వర్, సురేష్ గౌడ్, రాములు, గోపాల్, శివరాజ్, గోపాల్, బుచ్చయ్య, టిప్పు సుల్తాన్, వెంకటేశం, అద్నాన్, భుజంగం, రాజశేఖర్, మాణిక్యం, బాలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపులు



పాల్వంచ నీలగిరి వార్త ప్రతినిధి :
వే బిల్లులు లేకుండా రాత్రి సమయంలో లారీలతో తోలకాలు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. అభివృద్ధి పనుల ముసుగులో అక్రమ దందా చేస్తున్నారు. పాల్వంచ, ముల్కలపల్లి సరిహద్దుల్లో పెద్ద మొత్తంలో ఇసుక డంపులను ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని ప్రముఖ సినిమాలే ఆదర్శంగా తీసుకున్నట్లు కనబడుతుంది .మండల పరిధిలోని హిల్ వ్యూ వెనుక భాగంలో పెద్ద మొత్తం లో సుమారు 10 లారీల ఇసుకను డంప్ చేసి ఉంచారు సంభందిత అధికారులు స్పందించి వెంటనే సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సేవాలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా దేవీలాల్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక



పాల్వంచ నీలగిరి వార్త ప్రతినిధి :
హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన వేదికలో జరిగిన సేవలాల్ బంజారా సంఘం స్థాపించి 10 సంవత్సరాలు గడిచిన సందర్బంగారాష్ట్ర నలుమూలలనుండి రెండు వేల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర కమిటీ దేవీలాల్ నాయక్ ను సేవలాల్ బంజారా సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది సంఘం వ్యవస్థాపాక అధ్యక్షులు మోతిలాల్ నాయక్ నియామక పత్రం అందజేశారు ఈసందర్బంగా దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజన జాతి సమస్యలపై తన పోరాటం ఉంటుందని జాతి శ్రేయస్సు కోసం పాటుపడతనని బంజారా జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జాతీయ అధ్యక్షులు గాంధీ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భూమి లేని పేదలకు ఒకే దఫా ఆర్థిక సాయం అందించాలి

**వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి తాటి**



ఖమ్మం నీలి గిరి వార్త బ్యూరో డిసెంబర్ 23 :
భూమిలేని, నిరుపేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.12వేల ఆర్థిక సాయాన్ని ఒకే దఫా అందించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రకృతి విపత్తులు జాతీయ ఉపాధి హామీ పథకం సరైన రీతిలో అమలు కాకపోవడం తదితర కారణాలతో పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం సోమవారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని -నిలబెట్టుకోవడంలో జాప్యం చేసిందని ఇప్పుడు కూడా మొదటి దఫా ఆరువేలను డిసెంబర్ 28న ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారని అలా కాకుండా ఒకే దఫా రూ.12వేలు జమ చేయడం వల్ల పేదలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి ఇంత వరకు విధి విధానాలను -రూపొందించలేదని వెంటనే విధి విధానాలను రూపొందించి పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయాలని -ఆయన డిమాండ్ చేశారు. వృద్ధాప్య పింఛన్లను నాలుగు వేల రూపాయలకు పెంచుతామని చెప్పినప్పటికీ ఏడాది గడిచిన దానిని ఇంత వరకు పెంచలేదని దానిని కూడా కనీసం జనవరి మాసం నుంచి పింఛన్లను పెంపుదల చేయాలన్నారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో ఒకట్రెండు మినహా మిగిలిన వాటి విషయంలో తీవ్ర జాప్యం చేస్తుందని కొన్నింటి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని తాటి ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను -నెరవేర్చక పోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని తాటి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పగిళ్ల వీరభద్రం, వీరబాబు, చీనా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మంలో నిర్వహించే కాంగ్రెస్ ర్యాలీకి పార్టీ నాయకులకు, శ్రేణులకు ఆహ్వానంలి ఖమ్మం ఎంపీ ఉన్న రామసహాయం రఘురాం రెడ్డి పిలుపు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23:
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా.. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ జిల్లా కార్యాలయం ( సంజీవరెడ్డి భవన్) నుంచి జెడ్పీ సెంటర్ వరకు జరిగే నిరసన ర్యాలీకి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాల్సి%శీ%దిగా కోరారు. అనంతరం నూతన కలెక్టరేట్ లో వినతిపత్రం సమర్పించే.. కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిదిగా కోరారు. ఈ మేరకు ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి సోమవారం ఓ ప్రకటన వెలువడింది.

# అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



మియాపూర్ ఆల్విన్ క్రాస్ రోడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలోఆయన కార్యాలయంలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. బి. సి. శేరిలింగంపల్లి రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజు బీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ ముదిరాజుహాజరై తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభిస్తూ సభాధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ క్లుప్తంగా ఎజెండా గురించి తెలియజేశారు ముఖ్యంగా బీసీలకు సామాజిక న్యాయం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కమిటీల నిర్మాణం శేరిలింగంపల్లి నియోజక వర్గం అన్ని డివిజన్లో ఏర్పాటు గురించి విద్య వైద్యం మరియు పేదలకు సామాజిక న్యాయం అన్ని విధాల సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి లభించాలని ఎజెండా గురించి తెలియజేశారు మీ మీ అభిప్రాయాలు తెలియజేస్తూ అధికారమే అంతిమ లక్ష్యంగా పోరాటం ఉద్యమాలు చేయడమే ధర్మంగా బీసీ లందరూ ముందుకు రావాలని కోరడం జరిగింది. సమావేశానికి వచ్చేసిన సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు పెద్దలు తమ తమ అభిప్రాయాలను విన్నవించడం జరిగింది ప్రధాన కార్యదర్శి సురేష్ ముదిరాజ్ తన సందేశంలో బీసీలందరూ ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని మరియు ప్రభుత్వములో
ఏ పార్టీ ఉన్న బీసీలకు న్యాయం జరిగే విధంగా మనం పోరాడుదాం అందరూ సహకరించాలని నేను మీ తో కలిసి పని చేస్తననిసభకు హామీ ఇచ్చారు . మక్బూల్ భాయితమ సందేశం ఉర్దూలో ఉపన్యాసం చేస్తూ మన ఐకమత్యమే మనకు బలం నియోజకవర్గంలో సమస్యలు ఎన్నో ఉన్నాయి సమస్యలతో పాటు మనం అన్ని విధాల ముందుకెళ్లి ఉద్యమం చేస్తే తప్ప మనకు న్యాయం జరగదు మనం బీసీలందరూ ముందుకెళ్లి ఉద్యమం చేద్దామని మక్బూల్ బాయ్ తెలియజేయడం జరిగింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ అందరితో కలుపుకొని సెంట్రల్ జేఏసీగా ఏర్పాటు చేసుకొని మనము అధికారం సాధిద్దాం ఇందులో ముఖ్యంగా బీసీలు ఉన్న పెద్దన్నలాంటి కులాలు యాదవులు గౌడ్స్ ముదిరాజులు మున్నూరు కాపు పద్మశాలీలు ముందుకు వచ్చి అధికారం సాధించాలని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన బేరి రామచంద్ర యాదవ్ తమ అమూల్యమైన సందేశంలో బీసీలు ఐకమత్యంతో ఉంటేనే అధికారం మనకు సాధ్యం ఎన్నికలప్పుడే మనము సమావేశాలు ఏర్పాటు చేసుకొని హడావిడి చేసినంత మాత్రాన మనకు లాభం లేదు. శేరిలింగంపల్లి తో పాటు మనం రంగారెడ్డి జిల్లాను కూడా మన వేదికగా తీసుకొని కమిటీలు వేసుకుందాం అదే విధంగా పాత పది జిల్లాలను ముఖ్య కూడలిగా చేసుకొని కమిటీలు ఏర్పాటు చేసి జిల్లా కమిటీల ద్వారా మండలాల కమిటీలు కూడా అతి త్వరలో ఏర్పాటు చేద్దామని దీనికి మీరు శేరిలింగంపల్లి నుండి మాకు సహకరించాలని తెలియజేశారు ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం రావాలంటే మనం పోరాటం చేయాల్సిందే అగ్రవర్ణాలు ధన స్వామ్యంతో రాజ్యాన్ని ఏలుతున్నారు మనం మన ఓటు మనకే నినాదంతో ముందుకు పోదాం రాజ్యాధికారం సాధిద్దాం ఇందులో గ్రామస్థాయి నుండి హైదరాబాద్ స్థాయి వరకు మండల్ జిల్లా మున్సిపాలిటీలు ప్రతి ఒక్కరు కూడా పురపాలక సంఘాలు అందరూ కూడా మాకు సహకరించి ముందుకు రావాలని బీసీ ఐక్యవేదిక ఉద్యమంలో అన్ని కుల సంఘాలు పాల్గొనాలని ఈ సెంట్రల్ జేఏసీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కోసం కూడా పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఆఖరుగా అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ తమ సందేశంలో ఏజెండాతో పాటు నూతన సంవత్సరం లోపు లేదా నూతన సంవత్సరం మొదటి వారంలో మన యొక్క డిమాండ్లను తెలియజేసుకుంటూ కామారెడ్డి డిక్లరేషన్ 42% రిజర్వేషన్ అదేవిధంగా బీసీలకు సామాజిక న్యాయం విద్య వైద్యం మనకు సరైన క్రమంలో అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు 10 డివిజన్లో కమిటీలు అన్నిటిని ఏర్పాటు చేద్దామని దీనికి అందరూ సహకరించాలని తెల్పడం జరిగింది ఒకరోజు ధర్నా తేదీ తర్వాత తెలియజేస్తామని , 42% లోకల్ బాడీ స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో 42% కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వానికి మెమొరండం సమర్పించుదామని దీనికంతటికీ మన నియోజకవర్గంలోనీ
కుల సంఘాలన్నీ బీసీ సంఘాలన్నీ సహకరించాలని సమన్వయంతో ముఖ్యమంత్రి వద్దకు వెళ్దామని మెమొరండం సమర్పిద్దామని తెలియజేసుకున్నారు ఈ ఉద్యమంలో అందరు భాగస్వాములు కావాలని బీసీలకు పిలుపునిచ్చారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లందరూ అధిక సంఖ్యలో పాల్గొని వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి మున్సిపల్ కార్పొరేటర్ కౌన్సిలర్ కార్పొరేషన్ లో చైర్మన్ లకు మున్సిపాలిటీలో చైర్మన్ లుగా కూడా పోటీగా నిలబడి గెలవాలని బీసీలకు పిలుపునిచ్చారు ఆర్కే సాయన్న ముదిరాజ్ వందన సమర్పణతో రౌండ్ టేబుల్ సమావేశం ముగిసింది. సిరి లింగంపల్లి నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ,
బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయి అన్న ముదిరాజ్,
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ ముదిరాజ్,
శేరిలింగంపల్లి ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిళా అధ్యక్షురాలు సరోజనమ కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ముదిరాజ్, కార్యదర్శి నాగేష్ ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయడం జరిగింది.

## ప్రజావాణిలో మొత్తం 114 దరఖాస్తులు





**ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు**

**జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి
సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఆర్డిఓ వాసు చంద్రగార్లతో కలిసి స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం (114) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలనీ స్పెషల్ అధికారులకు ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి వారు ఇచ్చిన అంశాలను పరిశీలించి మొబైల్ యాప్‌లో వివరాలను పొందుపర్చాలని, ఈ సందర్భంగా ,క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శుల సర్వే సందర్భంగా దరఖాస్తు దారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి వివాదాలు, అవకతవ కలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి




**దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.**

**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23
కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి ఈ దేశ ప్రజలకి క్షమాపణ చెప్పాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వర్గ సంఘం భవనంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఈ దేశంలో లౌకికత్వాన్ని రక్షించాలని అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సెమినార్కి సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చేముందు ఈసారి బిజెపి ప్రభుత్వానికి 400 పార్లమెంట్ సీట్లు వస్తాయని 400 సీట్లు రాగానే రాజ్యాంగాన్ని మారుస్తామని ఎన్నికల ప్రచారంలో మోడీ ప్రభుత్వం చెప్పుకుంది. అంతేకాకుండా ఈ దేశంలో ఉన్న ముస్లింలపై క్రిస్టియన్లపై అక్క సును వెళ్ళ కక్కింది. ముస్లింలు క్రిస్టియన్లు ఈ భారతదేశం లో వాళ్లు కాదు వలసవాదులు అని వాళ్లు ఈ దేశాన్ని విడిచిపెట్టి పోవాలని ముస్లింలను పాకిస్తాన్ వెళ్లాలని ఇలా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంటూ వచ్చింది. అందుకే ఈ దేశ ప్రజలు బిజెపికి కేవలం 240 సీట్లు మాత్రమే ఇచ్చారు . ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు మద్దతు నితీష్ కుమార్ మద్దతు తోటి మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత మొన్న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఒకే దేశం ఒకే ఎన్నికంటూ ఈ దేశంలో జెమినీ ఎన్నికలు రావాలని పార్లమెంట్లో బిల్లు తేవాలని చూసింది కానీ తగిన మెజార్టీ లభించనందున బిల్లును వాయిదా వేయడం జరిగింది. బిజెపి ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రజల హక్కులను కాలరాల్చాలని చూస్తా ఉంది. అందుకు ప్రజలందరూ కూడా చైతన్యవంతులై ముందుకు సాగాలని బిజెపి కుట్రలను సాధనీయకుండా చేయాలని ఆయన అన్నారు. భిన్న మతాలు కలిగిన ఈ దేశం అందరిదీ భారతదేశం ఇక్కడ అందరికీ జీవించే హక్కు ఉంది ఎవరు ఎక్కడికి వెళ్లాల్సిన పనిలేదు అందరం భారతీయులమే అని చెప్పి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వరద సభ్యులు వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు, రమేష్, ఎస్ నవీన్ రెడ్డి, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు వజేనేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, పత్తిపాక నాగ సులోచన, ఎల్లంపల్లి వెంకట్రావు, షేక్ హి మామ్, శీలం వీరబాబు, సోమ వరపు సుధీర్, నాయిని నరసింహారావు, రంగు హనుమంత చారి, షేక్ బాబు, మద్ది సత్యం, ఎర్ర మల్లికార్జున్, వేల్పుల నాగేశ్వరరావు, గబ్బెటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డీఎం

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ డిపోలో మంగళవారం మధ్యాహ్నం3.00 నుండి 4:00 గంటల వరకూ డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవరకొండ డిపో మేనేజర్ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండ డిపో పరిధిలో, ఆర్టీసీ బస్సులకు సంబంధించిన ఏమయినా సూచనలు ,సలహాలు లేదా ఏవైనా సమస్యలను తెలియజేయడానికి ,పైన సూచించిన సమయంలో 9959226 311నంబర్ కు డయల్ చేయవలసిందిగా కోరారు.

## ప్రముఖ యోగా గురువు కొచ్చర్ల కమలరాణికి మాతృ వియోగం



నీలగిరి వార్త బ్యూరో :
ప్రకృతి ప్రేమికురాలు యోగా టీచర్, ప్రముఖ బుద్ధిస్ట్ కొచ్చర్ల కమలా రాణీ తల్లి అయిన కొచ్చర్ల ఝాన్సీ వయస్సు సుమారుగా 80 సం.లు సోమవారం ఉదయం ప్రకృతి ఒడిలోనికి చేరుకున్నారని తెలిపారు. నేటి ఉదయం 11. గం . కు అంతిమ యాత్ర జరుపబడును ప్రముఖులు మరియు బుద్ధిస్ట్ లు పాల్గొనాలని బుద్ధిస్ జమ్మ ధర్మరాజు తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## జాతీయ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన గోళ్ళ భూపతి రావు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త:
భద్రాచలం అభయాంజనేయ పార్క్ నందు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అత్యధిక పోషక విలువలు కల్గిన పి కె ఎమ్ మునగ రకాలను ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు , విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్ వెంకటేశ్వర్లు , గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్షుడు రామిసెట్టి కృష్ణార్జున రావు మరియు సంఘ సేవకుడు కడాలి నాగరాజులు నాటారు ఈ సందర్భగా గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ మునగ ఆకులో ఎన్నో అనారోగ్యాలను నిరోధించ గల శక్తి ముఖ్య పోషకాలు పుష్కలంగా వున్నయని, విటమిన్ సి, కాల్సియం, ప్రోటీన్, ఐరన్, అమెనో ఆసిడ్స్ కూడా ఉన్నట్లు తెలిపారు. సభ్యులతోపాటు పార్కు సందర్శకులు కూడా పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటీడీఏ ముందు వలస ఆదివాసులు ధర్నా



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
వలస ఆదివాసి గిరిజనుల సమస్యలు పరి ష్కరించాలని తెలం గాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మీడియం బాబురావు, ఆదివాసి గిరిజన సంఘం సున్నం గంగ,కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ విందులో పాల్గొన్న మండల తహసీల్దార్





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23

రఘునాథపాలెం మండలం పరిధిలోని దైవజనులందరి సహకారముతో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించు క్రిస్మస్ విందు వేడుకలలో తహసీల్దార్ కార్యాలయం రఘునాథపాలెం నుండి తహసీల్దార్ జి.లూథర్ విల్సన్ , నాయబ్ తహసీల్దార్ కె.మురళిదర్ , గిర్ధవర్ ఎల్.ప్రవీణ్ , సర్వేయర్ డి.శివ తదితరులు పాల్గొన్నారు . తెలంగాణ గవర్నమెంట్ క్రైస్తవులను ప్రేమించి రఘునాథపాలెం మండల పాస్టర్ ఫెలోషిప్ ను గౌరవిం పీస్ట్ ప్రోగ్రాంను మండల తహసిల్దారి సమక్షంలో వి వెంకటాయపాలెం శిలోహు ప్రేయర్ మందిరం నందు పీస్ట్ కమిటీ అధ్యక్షతన వాక్యోపదేశకులు ఎం తిమోతి , మాసేన ఖమ్మం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మంద సంజీవరావు , చైర్మన్ వెగ్గలం ఇమ్మానుయేలు , ప్రెసిడెంట్ బోడ దానియేలు , వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ జగన్ అంతోటి , గౌరవ అధ్యక్షుడు నల్లగట్ల లాజరు , సెక్రటరీ కూరపాటి సామ్యూల్ , రఘునాథపాలెం మండల పార్టీ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లింగాల జయరాజు , చైర్మన్ నందిపాటి అభిషేక్ , జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ , ట్రెజరర్ జయరాజ్ , వైస్ ప్రెసిడెంట్ పల్లె పొంగు ప్రశాంత్ మరియు కమిటీ వారి సహకారంతో జరిగినది .

# ఐటీడీఏ భద్రాచలం ఎదురుగా నిరువదిక సమ్మెలో 4వ రోజు విజయవంతమైంది



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

నిరసన సమ్మెలో పాల్గొన్న గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా వివిధ సంఘాలు, రాజకీయ పార్టీ నాయకులు - ఇల్లందు మాజీ శాసనసభ్యులు హరిప్రియ నాయక్ , టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని సురేందర్, %ఖుఖీ% వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,%ఖుఖీ% రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్. దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు, డీఎస్పీ భద్రాచలం డివిజన్ నాయకులు, భాషా పండితుల నాయకులు బాలు నాయక్, తదితరులు మద్దతు తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తదితరులు కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్ గారు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి. సక్రం,ప్రధాన కార్యదర్శి వీరన్న రాష్ట్ర నాయకులు శివ నాయక్, ఐటీడీ ఇన్చార్జి రాజేష్ , మీడియా పబ్లిసిటీ రూప్ల , మహిళా అధ్యక్షులు , పాంచాలి కమల, జిల్లా సీనియర్ నాయకులు, వీరన్న, రవి,బాబురావు, కేసీఆర్, సురేష్, హరీరామ్, రాందాస్, నిర్మల,సునీత, వెంకటరమణ రాము, బుచ్చయ్య, లక్ష్మణ్, నరసింహారావు,నాగేశ్వరావు, కృష్ణమూర్తి, రమేష్, జోహార్, బాబు సింగ్,నరేష్ ,జ్యోతి, నిర్మల సుజాత, వెంకటరమణ , తదితరులు పాల్గొన్నారు.

# పీవీకి నివాళులు అర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దివంగత మాజీ ప్రధాని పీవీ వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు పీవీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జేఎన్ఎస్ గ్రౌండ్స్ వద్ద పి.వి. గారి విగ్రహానికి నివాళులు అర్పించారు.అనంతరం మీడియాతో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ... నూతన సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ఆద్యుడు పివీ నరసింహారావు అని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. పీవీ నరసింహారావు అపర చాణక్యుడు, బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఎంపీ కొనియాడారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు ఇటీవల 'భారతరత్న' అవార్డు దక్కిందన్నారు. విద్యావ్యవస్థ సహా అనేక సామాజిక మార్పులకు కృషి చేశారని, భూ సంస్కరణలు అమలు చేసిన వ్యక్తి పీవీ అన్నారు. పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీ అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మానికే మణిహారం తీగల వంతెన

**కొత్త ఏడాదిలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి**

**ఈ నూతన బ్రిడ్జితో ఆహ్లాదకర ప్రయాణం**

**యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలి**

**డైవర్షన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి**

**బైపాస్, ప్రకాష్ నగర్ బ్రిడ్జిల మరమ్మత్తులు పూర్తి చేయాలి**

**అన్ని డివైడర్స్ వంతెనలు ఆధునికరించాలి**

**సమీక్ష సమావేశంలో మంత్రివర్యులు తుమ్మల**





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో:

నగరంలో నిర్మిస్తున్న తీగల వంతెన ఖమ్మం గుమ్మానికి మణిహారంగా నిలుస్తుందని, యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరులోగా తుది హంగుల పనులు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అండ్ బి శాఖ అధికారులు, తీగల బ్రిడ్జి నిర్మాణ సంస్థ అశోక బిల్డకన్ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖమ్మం నగరం రాజధాని తర్వాత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. మున్నేరు తీగల వంతెన అద్భుతమైన ఆకర్షణతో ఖమ్మానికి ల్యాండ్ మార్క్ కాబోతోందన్నారు. ఈ నెల 31లోగా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో అబ్బురపరిచే విధంగా నిర్మించిన తీగల వంతెనను కొత్త ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ వంతెనతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగడంతో పాటు ఖమ్మం అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. జనవరిలో అట్టహాసంగా ఈ బ్రిడ్జి ప్రారంభోత్సవాన్ని నిర్వహించేలా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం నగరంలోని సూర్యాపేట అశ్వరావుపేట ప్రధాన రహదారిలో 57/150 – 58/400 రహదారిపై ఈ తీగల వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహారాష్ట్ర నాసిక్ చెందిన ఎంఎస్ అశోక బిల్డకన్ సంస్థ 180.00 కోట్లతో ఈ బ్రిడ్జిని 24 నెలల కాలంలో శరవేగంగా నిర్మిస్తుందని మంత్రి కితాబు ఇచ్చారు. మొత్తం 16 ఫౌండేషనల్లో 12 ఫౌండేషన్లు పిఆర్ మరియు బెడ్ బాక్సులతో సహా పూర్తయ్యాయన్నారు. మిగిలిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. స్లాబ్ సెగ్మెంట్స్ నిర్మాణం పూర్తయ్యాయని మిగిలిన పనులన్నీ వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ ని దారిమళ్లించేందుకు డైవర్షన్ రోడ్డును పాత వంతెనకు సమాంతరంగా నిర్మాణం చేపడుతున్నామని వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. డైవర్షన్ రోడ్డు పాత కాజ్ వే ని తారు రోడ్డు నిర్మించాలని మంత్రి ఆదేశించారు. వర్షాకాలంలో కూడా ట్రాఫిక్ నియంత్రణకు పాత వంతెనను వాడుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నగరంలోని బైపాస్ రోడ్ లో గల ఆర్ అండ్ బి బ్రిడ్జ్, ప్రకాష్ నగర్ లోని వంతెన మరమ్మత్తులతో పాటు అన్ని వంతెనల మరమ్మత్తులు శరవేగంగా చేపట్టాలన్నారు. నగరంలోని అన్ని డివైడర్స్ మరమ్మత్తులు చేపట్టాలని అలాగే చిన్న పరిమాణంలో ఉన్న డివైడర్లు పోలీస్ శాఖ సహకారంతో నిర్మించాలన్నారు. అన్ని వంతెనలు ఆధునికరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల సూచించారు. ప్రజలకు మెరుగైన ప్రశాంతమైన ప్రయాణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచించారు.

# ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23:

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాలయాపన లేకుండా అమలు చేయాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలు అమల్లో పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు వికలాంగులు పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్ దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వం ను. ఎన్నికల్లో ఓడించారని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్య ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. 60 డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి డివిజన్ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని ప్రజా పోరాటాల లో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు . ఖమ్మం అసెంబ్లీ పరిధిలో స్థానిక సమస్యలపై పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ. జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్ మీరా సాహెబ్, పార్టీ మండల కార్యదర్శులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ పాల్గొన్నారు.

# సర్వశిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23 :

13 రోజులుగా సమ్మె చేస్తున్న సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా - సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. సమ్మెను పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ముఖ్యంగా విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన తెలిపారు. కలెక్టరేట్ వద్ద సమ్మె చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులకు సోమవారం సిపిఐ పక్షాన పూర్తి మద్దతు తెలిపారు. ఆందోళన చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ -ఎన్నికలకు ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించడం తగదన్నారు. ముఖ్యమంత్రి తక్షణం జోక్యం చేసుకుని సమస్యకు -పరిష్కారం చూపాలని సురేష్ డిమాండ్ చేశారు. సర్వ శిక్షా ఉద్యోగుల శ్రమ దోపిడీ జరుగుతుం దని వారిని రెగ్యులర్ -ఉద్యోగులుగా గుర్తించాలని లేదంటే వేతన సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను -పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న ప్రభుత్వం కస్తూర్బా, సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. మద్దతు తెలిపిన వారిలో -ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు నంబూరి శంకర్రావు ఉన్నారు.

# హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

సిఐటియు ఆధ్వర్యంలో డిడి టిడబ్ల్యు కి వినతి పత్రం

గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ కాంట్రాక్ట్ వర్కర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఐటిడిఏ అధికారిని డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణమ్మ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎం.బి నర్సారెడ్డి ,మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికుల జీవితాలతో ఆటలాడు తున్నారని విమర్శించారు, గతంలో అధికారంలోఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఒకే బాటలో నడుస్తున్నాయని ఆరోపించారు. పాలకుల విధానాలతో కాంట్రాక్ట్ కార్మికులకు ఒరిగినది ఏమీ లేదని స్పష్టమవుతుందని అన్నారు. గత ఐదు నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న గిరిజన కార్మికులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇది సరైన విధానం కాదని అన్నారు. చాలీచాలని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు ఒక నెల జీతం లేకపోయినా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు వెంటనే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెకు దిగటానికి కూడా వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గడ్డం స్వామి, %చీ% నాగరాజు, సంఘం నాయకులు హరిలాల్, మంగమ్మ, ఈశ్వర్, సుబ్బయ్య, సావిత్రి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ గుడి అధ్యక్షురాలును సన్మానించిన లయన్ డాక్టరు గోళ్ళ భూపతి రావు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త:

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గెట్ వద్ద ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి టెంపుల్ కు గ్రీన్ భద్రాద్రి సభ్యురాలు పర్యవరణ ప్రేమికురాలైన గంగభారతిని అధ్యక్షురాలుగా నియమించబడిన సందర్భంగా డా. గోళ్ళ భూపతి రావు, ఎల్ వెంకటేశ్వర్లు, కడాలి నాగరాజు లు ఆమెను దుస్సాలువాతో సన్మానించారు. ప్రముఖ పర్యప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రిలో వీరు చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావతు వేంకటేశ్వర్లు, సంఘ సేవకుడు కడాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో 6 నెలలు జైలు శిక్ష

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మ్యాజిస్ట్రేట్ కోర్టు జడ్జి సోమ వారం చెక్కు కేసులో ఆరు నెలలు జైలు శిక్ష, రూ.5 లక్షలు జరిమానా విధించారు. కల్లెం వీరాంజనేయులు వద్ద రాంశెట్టి శ్రీను(ఐటీసీ ఎంప్లాయ్ సారపాక) 5 లక్షల రూపాయలు చెక్ హామీగా పెట్టి రూ. 5 లక్షలు తీసుకున్నాడు. ఆ చెక్ బ్యాంకులో వేయగా చెక్ బౌన్స్ కాగా సదరు కల్లెం వీరాంజనేయులు కోర్టులో కేసు వేశారు. కోర్టులో వాదపవాదములు అనంతరం ముద్దాయి రామ్శెట్టి శ్రీనుకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ. 5 లక్షలు నష్టపరిహారం విధించారు. పిర్యాదు తరుపున న్యాయవాది ముత్యాల కిషోర్ కేసు వాదించారు.

# మామిల్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23:

జిల్లా స్థానిక మామిల్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఈరోజు సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లలందరూ ఏంజెల్స్, శాంటా క్లాస్ దుస్తుల ధరించి ఎంతో అందంగా కనులు విందుగా కనబరిచారు . పిల్లల తల్లిదండ్రులు ఎంతో ఆహ్లాదకరంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే క్రిస్టమస్ యొక్క ప్రత్యేకతను తెలియజేశారు. పిల్లలు వివిధ రకాల ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ , ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇంచార్జ రేణుక , ప్రీ ప్రైమరీ ఇంచార్జ గీత, ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అభివృద్ధి పనులలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో జిడబ్ల్యూఎంసి, కుడా, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల ద్వారా చేపట్టిన, కొనసాగుతున్న, చేపట్టబోయే పనులు, ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీల అభివృద్ధి పనుల పురోగతిని వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓలు అనూజ్ అగర్వాల్ లావణ్య, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈ ఈలు శ్రీనివాస్, భీమ్రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం బ్యూరో నీలగిరి వార్త :**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధికారులను ఆదేదించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.
ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నేషనల్ మ్యాథమెటిక్స్ డే

**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త డిసెంబర్ 22:**
శ్రీనివాస రామానుజన్ జన్మదినం మరియు నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా సోమవారం దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల నందు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు సైన్ తీటా, కాస్ తీటా, టాన్ తీటా, కాట్ తీటా, సెక్ తీటా మరియు కోసెక్ తీటా బృందాలుగా ఏర్పడి క్విజ్ లో పాల్గొన్నారు. దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి శ్రీనివాస రామానుజన్ అంతటి వారు కావాలని ఆకాంక్షించారు. ఈ క్విజ్ పోటీలో విన్నర్ గా ఎంపికైన కోసెక్ తీటా టీం జోష్న, ప్రదీప్, నవదీప్ సభ్యులను మరియు రన్నర్ గా ఎంపికైన కాస్ తీటా టీం సౌమ్య, కిషోర్, సుమంత్ సభ్యులను దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ అభినందించారు. ఈ కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, మ్యాథమెటిక్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, బీటెక్ అకడమిక్ ఇంచార్జ్ ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్ సతీష్, ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్.కె హమీదుల్ల, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ ప్రవీణ్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్, పుల్లయ్య, కళ్యాణ్, కళాశాల టెక్నికల్ స్టాఫ్ విద్యాసాగర్, సోమశేఖర్, మౌనిష, లక్ష్మణ్, త్రివేణి, లక్ష్మి ప్రసన్న మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సొసైటీ ఎన్నికల్లో టీబీజీకేఎస్ అభ్యర్థి విజయకేతనం

## వేముల శైలేష్ కిరణ్ డైరెక్టర్ గా ఎన్నిక

## విజేత ను అభినందించిన ఎంపీ వద్దిరాజు



**కొత్తగూడెం, నీలగిరి వార్త, డిసెంబర్, 23:**
సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హెూరాహెూరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (%ుదీ+ఖూ%) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో నిలిచారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో %ుదీ+ఖూ% అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నిక్కై గులాబీ జెండాను రెపరెపలాడించిన శైలేష్ కిరణ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా సత్య శారద.



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
జిల్లాలో మత్తు పదార్థాలు, మారకద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లాహెూకలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు.
సోమవారంహెూజిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై హెూడిసిపి రవీందర్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయాహెూశాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్హెూమాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు.విద్యాసంస్థల సమీపంలో కిరాణా షాపుల వేదికగాహెూగంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్హెూచేయాలనీ డీసీపీ రవీందర్ కి సూచనలు చేశారు .
జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసిగడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే ఇలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి (ఇంచార్జ్)మాధవ రావును ఆదేశించారు.జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలుహెూతీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమామస్పదమైన రైతులు ఉన్నాయి ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ కి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ,నర్సంపేటఆర్డిఓలు,సత్యాపాల్ రెడ్డి, ఉమారాణి, డిసిపి ఈస్ట్ జోన్ రవీందర్, ఏసిపిలు మామునూర్ తిరుపతి,సైదులు, కిరణ్ కుమార్, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్లు డా. శ్రీజ, శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం నీలి గిరి వార్త బ్యూరో డిసెంబర్ 23**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలు సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.కామేపల్లి మండలం పండితా పురం గ్రామానికి చెందిన బి. రవి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 77 నందు ఎకరం 20 గుంటల వ్యవసాయ భూమి తన తల్లి పేరు మీద ఉందని, ఆ భూమిపై తాను ఆధారపడి జీవిస్తున్నామని, 10 సంవత్సరాల క్రితం ఎన్టీపీసీ స్వాధీనం చేసుకుని జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటివరకు ఎటువంటి ఉద్యోగం ఇప్పించలేదని, దరఖాస్తు పరిశీలించి నాకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓకు రాస్తూ పరిశీలించి నిబంధనలు ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.రఘునాథ పాలెం మండలం భూడిదంపాడు గ్రామానికి చెందిన కే. శిల్ప ప్రజా పాలన కార్యక్రమం నందు దరఖాస్తు నెంబర్ 202438/499 ద్వారా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేశానని, గ్రామంలో జరిగే సర్వేలో తన పేరు రాలేదని, ఆన్లైన్లో పేరు వచ్చే విధంగా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
సింగరేణి మండలం గంగారాం తండ గ్రామానికి చెందిన భూక్యా ఉషారాణి తాను బిఎడ్ చదివానని, సదరం



సర్టిఫికెట్లో వివరాలు తప్పుగా నమోదు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన తుడుం బేబి తాము ఎస్సి కులానికి చెందిన వారమని, కూలి పని చేస్తూ జీవిస్తున్నామని, వ్యవసాయం నిమిత్తం సెంటు భూమి లేదని మా యందు దయతలిచి వ్యవసాయం చేసుకునేందుకు ప్రభుత్వం తరపున భూమి సహాయం చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు తహసిల్దార్కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, తదితరులు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాలమాయా దేవి

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23**
ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి.
ఓటర్ సవరణ జాబితా 2025 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో ఓటర్ సవరణ జాబితా 2025 పై ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయాదేవి, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లాలో చేపడుతున్న చర్యలను అదనపు కలెక్టర్లు, అధికారులు వివరించారు.ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బి. బాలమాయా దేవి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరం, క్లెయిమ్ ను పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఓటర్ జాబితా నుంచి ఓటు తీసే సమయంలో స్పష్టమైన సమాచారం, కారణాలు ఉండాలని, ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా



జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.
అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, జిల్లాలో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సందర్భంగా ఫారం 6, 6ఏ, 7, 8 దరఖాస్తులు 21 వేల 274 రాగా, ఇప్పటివరకు 18 వేల 192 దరఖాస్తులు పరిష్కరించామని, 2 వేల 977దరఖాస్తులు తిరస్కరించగా, 105 పెండింగ్ లో ఉన్నాయని, నవంబర్ నెలలో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.
ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, తహసీల్దార్లు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పాములపర్తి వేంకట నరసింహారావు 20వ వర్ధంతి

**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో డిసెంబర్ 23**
సంజీవరెడ్డి భవన్-ఖమ్మం

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ పాములపర్తి వేంకట నరసింహారావు గారు ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశారు. ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దాక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి.1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం. 1957 లో మంథని నియోజక వర్గం నుండి శాసనసభకు ఎన్నికవడం ద్వారా పీవీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పదవీ రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. ఇదే నియోజకవర్గం నుండి వరుసగా నాలుగు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1962 లో మొదటిసారి మంత్రి అయ్యాడు. 1962 నుండి 1964 వరకు న్యాయ, సమాచార శాఖ మంత్రి గాను, 1964 నుండి 67 వరకు న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి, 1967 లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, 1968-71 కాలంలో న్యాయ, సమాచార శాఖ మంత్రి పదవులు నిర్వహించాడు. ముఖ్యమంత్రిగా ఉండగా భూసంస్కారులను



అమలుపరచెందుకు చర్యలు తీసుకున్నాడు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా %×చీఖజ%,మహిళా,కిసాన్,మైనారిటీ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మద్దినేని రమేష్,కమతం రామక్రిష్ణ, జిల్లా ఓబిసి సెల్,%×చీఖజ% ఉపాద్యక్షులు గజ్జెల్లి వెంకన్న,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు,నగర %శీఎ౩% సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు బోజెడ్ల సత్యనారాయణ, తూములూరి లక్ష్మి నరసింహరావు, చల్లా ప్రతిబారెడ్డి, లక్ష్మి,తిరుమలశెట్టి జయప్రకాష్ నాయుడు,బోయిన వేణు,బచ్చలికూర నాగరాజు,జెరిపోతుల అంజనీ కుమార్, భూక్యా సురేష్ ఉనికి నాయక్,వీరయ్య గౌడ్, రమణ, బండి నాగేశ్వరరావు, సరిత,బ్రహ్మారెడ్డి యాసబోయిన శ్రీశైలం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకమని లిరాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. సోమవారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ ఓ సీటీలోని మంత్రి క్యాంప్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,పాస్టర్లలతో కలిసి క్రిస్మస్ వేడుకల కేక్ కట్ చేసి, నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పాస్టర్ లందరికీ మంత్రి తన సొంత ఖర్చుతో దుస్తులను పంపిణీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఏసు బోధనలు ఒక మతానికి సంబంధించినవి కావని యావత్తు మానవాళికి మార్గదర్శకత్వం చేసేవి అని తెలిపారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ప్రపంచానికి బోధించిన శాంతి దూత యేసు అని అన్నారు. ఈ సందర్భంగా లేబర్ కాలనీ సిబిస్సి చర్చి అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన కోటి రూపాయల నిధుల జీవో ప్రతిని మంత్రి పాస్టర్లకు అందజేశారు.క్రిస్టియన్ మైనార్టీల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి తెలిపారు.దేశంలో సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో క్రిస్మస్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.గతంలో ఎన్నడు లేని విధంగా



చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు ఆధురనీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.జిల్లాలో వేడుకలు ఘనంగా నిర్వహించుటకు అధికారులు క్రైస్తవ సంఘాలు పాస్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మన చిన్నతనంలోనే జీవితంలో నైతిక విలువలు పాటించితే శాంతా క్లాస్ బహుమతులు ఇస్తారని చెప్పేవారని గుర్తు చేశారు. దేశ సంతోష సూచిక వినయం కరుణ ద్వారానే నిర్ధారించడం జరుగుతుందన్నారు. సోదరాభావం వినయ కరుణతో సంతోషంగా మనమందరం జీవించవచ్చు న్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో క్రైస్తవులకు మంత్రి స్వయంగా వడ్డించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కార్పొరేటర్లు గుండు చందన పూర్ణ చందర్, పల్లం పద్మ, భోగి సువర్ణ, బైరబోయిన ఉమ, సురేష్ జోషి, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ, కావేటి కవిత, మరుపల్ల రవి, బాల్నే సురేష్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, ఫురా□న్, జిల్లా మైనార్టీ, బీసీ సంక్షేమ అధికారులు పుష్పలత, రమేష్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వరరావు,వివిధ క్రీస్తవ సంఘాల పాస్టర్లు జగ్గీవన్ బాబ్జి, పి ఆర్ సల్మాన్, దీన్ దయాల్, ప్రేమ అరుణ్, ఫాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు బాణాపురం విద్యార్థునుల ఎంపిక



**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 23.**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-17 బాలికల క్రికెట్ ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ ఎంపికల్లో బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థునులు టి. శ్రీ హర్షిత, వి. వెన్నెల, బి. రేవతి, మంచి ప్రతిభ చూపి, జనవరి లో ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారు.తమ పాఠశాలకు చెందిన విద్యార్థునులు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి , ఫిజికల్ డైరెక్టర్ వి. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తమ హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరెన్నో మంచి విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన డిపిఓ ఆశాలత





**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 23.**
ముదిగొండ పరిధిలోని కమలాపురం,న్యూలక్ష్మీపురం గ్రామాలలో సోమవారం డిపిఓ ఆశాలత క్షేత్రస్థాయిలో పర్యటించారు,ఈసందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి సెక్రెటరీలతో మాట్లాడారు,ఇండ్ల సర్వే యాప్ లో సాంకేతిక లోపాలు ఏమైనా తలెత్తుతున్నాయా,అని ఆమె అడిగి తెలుసుకున్నారు.లోపాలు లేకుండా సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీఓ వాల్మీకి కిషోర్,పంచాయతీ సెక్రటరీలు,సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అనగాష్టమి వ్రతాలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
మార్గశిర మాసం బహుళ అష్టమి సోమవారం ప్రధాన అనగాష్టమి ని పురస్కరించుకొని వరంగల్ లోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో వేలాది మంది భక్తులు భక్తి శ్రద్దలలో అనగాదేవి.. అనగస్వామి.. అష్టసిద్ధుల వ్రతం ను ఆచరించుకున్నారు దత్త ప్రచారక్ కొక్కల రాజేంద్ర ప్రసాద్ వ్రతాలను భక్తుల చేత చేపించారు.. దాదాపు 3000 మంది భక్తులు ఆశ్రమం నకు తరలి రాగ వ్రతం ఆచరించుకున్న అనంతరం అన్న పూర్ణ మందిరంలో మహ అన్న దానం నిర్వహించారు ఈ సందర్భంగా దత్త ప్రచారక్ కొక్కుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దత్త క్షేత్రంలో వేలాది మంది భక్తుల తో వ్రతాలు జరుగుతున్నాయి అని ఈ వ్రతం ను భక్తులు నిర్వహించడం వలన అష్ట ఐశ్వర్యం ఆరోగ్యం.. రుణ బాధలు తొలిగి వివాహం కానీ వారికీ వివాహం జరుగుతుంది అని తెలిపారు భక్తుల చేత వ్రతం నిర్వహించడం జరిగింది ప్రధాన అనగాష్టమి సందర్భంగా వరద దత్త క్షేత్రంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దరు..వ్రతం అనంతరం మహ మంగళ హారతి.. మహ నైవేద్యం నివేదన అనంతరం మహ అన్న దానం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు కంటెం లక్ష్మి నారాయణ.. %ూతీశీట% కృష్ణప్రసాద్..బెండల అర్జున్ రావు.. చెకిలం ఏకంబరం... తోట శివకుమార్.. వడిచర్ల శ్రీనివాస్.. నిమ్మల యుగంధర్ జూలూరి శ్రీనివాసరావు.. కేతిరెడ్డి విజేందర్ రెడ్డి..కర్రు ఓం ప్రకాష్..అర్చకులు రాపాక గోపికృష్ణ శర్మ.. ఏసీపీ సత్యనారాయణ... మాజీ జడ్పీ చైర్మన్ సమ్మరావు పలువురు వ్యాపారులు. అధికారులు.. మాతృమండాలి సభ్యులు.. భక్తులు ఆశ్రమం మేనేజర్ రవి ఎల్లయ్య.. తదితరులు పాల్గొన్నారు.

